Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 83 విశాఖపట్నం, 05 జనవరి 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## అనకాపల్లిలో టిడ్కో గృహాల పంపిణీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో పేదవారి సొంత ఇంటి కల నిజం చేసింది ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. అనకాపల్లిలోని సత్యనారాయణ పురంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి సుబ్బారెడ్డి 2744 టిట్కో గృహాలను గురువారం లబ్ధి దారులకు అందజేసి వారితో గృహ ప్రవేశాలు చేయించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 50 వేల మందికి టిట్కో గృహాలు మంజూరు చేశామని ఆయన తెలియజేశారు. ఒక్క అనకాపల్లి నియోజకవర్గంలోనే 20వేల కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మించి ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని ఉచితంగా అం దజేస్తూ ప్రజల మన్ననను ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అందుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని పెద్ద ఎత్తున అందజేస్తున్నామని మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని సుబ్బారెడ్డి తెలియజేశారు.

మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ టిట్కో గృహాలు పేదవారికి సంక్రాంతి కానుకగా అందజేస్తున్నామని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో టిట్కో గృహాలను ప్రభుత్వం దగ్గర నుంచి లబ్ధిదారులు కొనుక్కోవాల్సి వస్తోందని గ్రహించి, తాను అధికారంలోకి వస్తే వీటిని లబ్ధిదారులకు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నారని దానిని ఇప్పుడు ఖచ్చితంగా అమలు

(మిగతా 2లో)

## నేటి నుంచి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వవిద్యాలయం వేదికగా శు క్రవారం నుంచి 37వ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ (యూనిఫెస్ట్) 2023-24 ప్రారంభం కానుంది. ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు ఏయూలో జరిగే ఈ వేడుకలకు యువ భేరి అని నామకరణం చేసారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచ్చేరి నుంచి 20కిపైగా విశ్వవిద్యాలయాలకు చెందిన 700 మంది విద్యార్థులు ఈ యూత్ ఫెస్టివల్‌లో భాగమ వుతున్నారు. ఆరు విభాగాలలో 28 అంశాలలో పోటీలను నిర్వహిస్తారు. విద్యార్థులకు, వారితో వచ్చే మేనజర్స్, ఇతర సభ్యులకు వర్సిటీలో వసతి, భోజన సదుపాయాలను కల్పిస్తున్నారు. పోటీలలో విజేతలను ఎంపిక చేయడానికి దేశం నలుమూలల నుంచి

(మిగతా 2లో)

## కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల




దిల్లీ: వైఎస్సార్ తెలంగాణ పార్టీ (వైతెపా) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమెకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిం చారు. బుధవారం విజయవాడ నుంచి దిల్లీ చేరుకున్న ఆమె, గురువారం ఉదయం తన భర్త అనిల్‌తో కలిసి ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో ఆమె కాంగ్రెస్‌లో చేరారు. దీంతో వైతెపాను హస్తం పార్టీలో విలీనం చేసినట్లయింది.

వైతెపాను కాంగ్రెస్‌లో విలీనం చేయడం సంతోషంగా ఉందని వైఎస్ షర్మిల అన్నారు. నేటి నుంచి కాంగ్రెస్‌లో వైతెపా ఒక భాగమని చెప్పారు. కాంగ్రెస్‌లో చేరిన అనంతరం ఆమె మాట్లాడారు. "వైఎస్సార్ తన జీవితమంతా కాంగ్రెస్

(మిగతా 2లో)

## శబరిమలలో మకరజ్యోతి దర్శనంపై కీలక నిర్ణయం



కేరళలో ఇసుకేస్తే రాలనంత మంది అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు రావటంతో భక్తుల సందడి కొనసాగుతోంది. శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవటానికి భక్తులు భారీ సంఖ్యలో రావటంతో అయ్యప్ప స్వామి దర్శనానికి ఆలస్యం అవుతోంది. ప్రస్తుతం దర్శనానికి 10 గంటల నుండి 12 గంటల సమయం పడుతోంది.

రద్దీ కారణంగా మకరజ్యోతి దర్శనం కోసం పరిమితి మేరకే భక్తులను అనుమతి ఇస్తామని ట్రావెన్‌కోర్ దేవస్థానం ట్రస్ట్ పేర్కొంది. ఈనెల 14న 40వేల మంది భక్తులకు, 15వ తేదీన 50వేల మంది భక్తులకు దర్శనం చేసుకోవటానికి అనుమతి ఇచ్చింది.

14, 15 తేదీలలో మహిళలు, పిల్లలు రావొద్దని భక్తులను కూడా అప్రమత్తం చేసింది. ఈ నెల 10 వ తేదీ నుండి స్పాట్ బుకింగ్ లను రద్దు చేశారు.

నవంబర్ 17 నుండి డిసెంబర్ 27 వరకు మండల దీక్షకు వచ్చిన భక్తులే 32 లక్షల మంది ఉన్నట్టు ట్రావెన్‌కోర్ దేవస్థానం పేర్కొంది. 241కోట్ల రూపాయల ఆదాయం వచ్చినట్లు, ఇంకా లెక్కింపు కొనసాగుతోందని, ఆదాయం పెరిగే అవకాశం కూడా ఉన్నట్టు పేర్కొంది.

## స్వర్ణభారతి స్టేడియం పునరాభివృద్ధికి మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునరాభివృద్ధి పనులు చేపడుతున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెందిన స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంను స్మార్ట్ సిటీ నిధులతో పునరాభివృద్ధి పరుచుటకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, విశాఖ నగరం క్రీడలకు ఎంతో అనుకూలమైనదని జాతీయ, అంతర్జాతీయ క్రీడలు విశాఖ నగరంలో తరచుగా జరుగుతుంటాయని అందుకు తగిన విధంగా క్రీడల పోటీలను నిర్వహించేందుకు అనుకూలమైన స్టేడియం, ఇండోర్ స్టేడియంలు చాలా అవసరం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరంలో క్రీడలు నిర్వహించేందుకు అనుకూలంగా స్టేడియంలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు రూ.16 కోట్ల 90 లక్షల స్మార్ట్ సిటీ నిధులతో స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునరాభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేయడమైనదన్నారు. ముఖ్యంగా స్టేడియంలో లోపల, బయట ఏసిపి క్లాడింగ్ చిల్లులు కలిగిన మెటల్ క్లాడింగ్, స్ట్రక్చరల్ గ్లేజింగ్ వర్క్, 3 లేయర్ల రూఫింగ్, బయట ఆట స్థలంలో ఈపిడిఎం ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్‌పై మ్యూరల్ ఆర్ట్స్, టెక్చర్ పెయింటింగ్, పార్కింగ్ స్థలం లో సిమెంట్ కాంక్రీట్ ఫ్లోరింగ్ స్టేడియం చుట్టూ తారు రోడ్లు, రెండు షట్టర్ల స్లైడింగ్ విండోలు, టైల్స్ ఫ్లోరింగ్, డాడూయింగ్, రెస్ట్ రూమ్ క్యూబికల్స్ మొదలైన పనులు చేపట్టడమైనదని తెలిపారు. అంతేకాకుండా ఎలక్ట్రికల్ మరమ్మత్తులు, హెచ్ వి ఏసి సిస్టం, సీసీటీవీ నెట్వర్క్, ప్లంబింగ్ వంటి ఆధునీకరణ పనులు చేపడతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి, జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజనీరు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు




సంక్రాంతికి సొంత ఊళ్లకు వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్న వారికి రైల్వే శాఖ మరో తీపికబురు చెప్పింది. సంక్రాంతి పండుగ సీజన్‌లో రైళ్లలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మరిన్ని ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే గురువారంనాడు (4 జనవరి) ప్రకటించింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో 32 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించిన రైల్వే అధికారులు ఇప్పుడు మరో నాలుగు ప్రత్యేక రైళ్లను ప్రకటించారు. సికింద్రాబాద్-

కాకినాడ టౌన్ మధ్య రెండు ప్రత్యేక రైళ్లు, హైదరాబాద్- కాకినాడ టౌన్ మధ్య రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. ప్రత్యేక రైలు నెం.07021 జనవరి 11న రాత్రి 09 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 08.00 గం.లకు కాకినాడ టౌన్ చేరుకోనుంది. అలాగే ఎదురు దిశలో ప్రత్యేక రైలు నెం.07022 జనవరి 12వ తేదీన సాయంత్రం 05.40 గం.లకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 05.55 గం.లకు సికింద్రాబాద్ చేరుకోనుంది.

అలాగే ప్రత్యేక రైలు నెం.07023 జనవరి 12న సాయంత్రం 06.30 గం.లకు హైదరాబాద్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 07.10 గం.లకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. ఎదురు దిశలో ప్రత్యేక రైలు నెం. 07024 జనవరి 13న రాత్రి 10.00 గం.లకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 08.30 గం.లకు హైదరాబాద్ చేరుకుంటుంది.

సికింద్రాబాద్-కాకినాడ టౌన్ మధ్య నడిచే ప్రత్యేక రైళ్ల జనగామ, కాజీపేట్, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, రాయనపాడు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, అనపర్తి, సామర్లకోట జంక్షన్ రైల్వే స్టేషన్లలో ఆగనుంది.

అలాగే హైదరాబాద్-కాకినాడ టౌన్ మధ్య నడిచే రెండు ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్ జంక్షన్, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు జంక్షన్, విజయవాడ జంక్షన్, గుడివాడ జంక్షన్, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, అనపర్తి, సామర్లకోట సంక్షన్ రైల్వే స్టేషన్లలో ఆగనుంది.

ఈ నాలుగు ప్రత్యేక రైళ్లలో ఏసీ 2 టైర్, ఏసీ 3 టైర్,

(మిగతా 2లో)

## సాగర పరిక్రమతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సాగర పరిక్రమ కార్యక్రమంతో మత్స్యకార సోదరు లకు తగిన ప్రోత్సాహం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు రానున్నాయని, మరింత ఆర్థిక భరోసా లభించనుందని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలా పేర్కొన్నారు. ఫిషింగ్ హర్బర్ వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన 10వ సాగర పరిక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కార్యక్రమంలో భాగంగా కేంద్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ సహాయ మంత్రి డా. ఎల్. మురుగన్, రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి డా॥ సీదిరి అప్పల రాజులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి 10వ సాగర పరిక్రమ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పురుషోత్తమ్ రూపాలా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, అందు లో మత్స్యకారుల కోసం అనేక కార్యక్రమాలు ఉన్నాయని పేర్కొన్నారు. అందులో సాగర పరిక్రమ కార్యక్రమం ఒకటని, పదో విడత కార్యక్రమాన్ని విశాఖలో నిర్వహించుకుం టున్నట్లు చెప్పారు. మత్స్యకారుల సమగ్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, అందులో భాగంగా 2019లో మత్స్యకారుల కోసం ప్రత్యేకంగా కేంద్ర మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సాగర పరిక్రమ ద్వారా కేంద్ర ప్రభుత్వం మత్స్యకారులకు చేస్తున్న కార్యక్రమాలను వివరించడం, వాటిని వినియోగించుకునేలా చేయడం దీని ముఖ్య ఉద్దేశమన్నారు. పర్యటనలో భాగంగా తీరప్రాంతాల్లోని బాగా పనిచేసే ఫార్మసికల్, ఫిష్ ఫీడ్ అసోసియేషన్, ఎక్స్పోర్ట్ అసోసియేషన్, ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్, నేచురల్ అసోసియేషన్ల వద్దకు స్వయంగా వెళ్లి వాళ్ళ కష్టాలు తెలుసుకున్నానని, వాటికి పరిష్కార మార్గాలు కనుక్కొని వెంటనే అమలు చేస్తా నన్నారు. మహిళ మత్స్యకారులు ఎక్కువగా వచ్చారని, వారి సమస్యలు విన్నామని, వాటిని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి అప్పల రాజు తనకు చాలా విషయాలు చెప్పారని, వాటిని తొందరగా పరిశీలించడానికి ప్రయత్నిస్తానని హామీ

(మిగతా 2లో)



## ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేసేవరకు నిరసనలు కొనసాగిస్తాం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఏపీ ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తీసుకొచ్చిన ఏపీ భూహక్కుల చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల సంఘాలు ఆధ్వర్యంలో జరుగుతున్న బాయ్ కాట్, ఆందోళనలు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా గురువారం నాడు యలమంచిలి బార్ అసోసియేషన్ సభ్యులు భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వం దిగి వచ్చి ఈ చట్టాన్ని రద్దు చేసే వరకు నిరసనలు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. శ్రీనివాస్ పట్నాయక్, కార్యదర్శి కూనిశెట్టి శ్రీనివాస్, లాలం రమణ మూర్తి,అన్నపూర్ణయ్య, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ అవ్వ తాతల పెన్షన్ వేడుక



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** వైయస్ఆర్ 3000 రూపాయల పెన్షన్ సందర్భముగా ఈరోజు తాల్లవలస గ్రామంలో భీమిలి మండల సమావేశం నిర్వహించడం అయినది అందులో భాగంగా మన టీ నగరపాలెం కి సంబంధించి పోలి పిల్లి నారాయణమ్మకి పెన్షన్ గౌరవ భీమిలి శాసనసభ్యులైనటువంటి ముత్తం శెట్టి శ్రీనివాసరావు, అలాగే మన గ్రామ సర్పంచ్ పొట్నూరు ఛాయా గౌతమి చంద్రశేఖర్ , ఎంపీటీసీ పళ్ళ నీలిమ సన్యాసిరావు, భీమిలి మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వాసు రాజు ,జడ్పిటిసి గాడు వెంకటప్పడు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహాలు సంగం సభ్యులు దాట్ల పెద్ద బాబు, టి నగరపాలెం పార్టీ ప్రెసిడెంట్ బాయన మంగరాజు తదితరులు చేతుల మీదుగా 3000 రూపాయలు పెన్షన్ అందించడం జరిగింది.

**పంచాంగం**

శుక్రవారం 05-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : బ. నవమి రా. 07.48
నక్షత్రం : చిత్త సా. 04.50
వర్జ్యం : రా. 10.46 ల 12.17

## అంగన్వాడీ సమస్యలు పై 24 వ రోజు ఉద్యతం చేసిన సిబ్బంది

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ 24.వ. రోజు సమ్మెలో భాగంగా పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా కోశాదికారి గొర్లి వెంకటరమణ,అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు లీడర్స్ మర్రాపు అలివేలు,సాలూరు గౌరీమణి ఆధ్వర్యంలో సమ్మె కొనసాగింది.సమ్మెకు మద్దతుగా పార్వతీపురం పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు మద్దతు తెలిపారు.నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలకు జీతాలు పెంచేటంత వరకు సమ్మె కొనసాగుతుందని, సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ బి.శాంతి,కే.రాజేశ్వరి, ఎం.గౌరీ,బి.సునీత మరియు అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు



## కార్పొరేషన్లు పెట్టి నిధులు లేకపోతే లాభమేంటి?: చంద్రబాబు



**అమరావతి:** నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలంటే అవకాశం రావాలి.. అలా రాకపోతే ఎవరూ నాయకుడిగా మారలేరని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు కృషి చేశానని.. ఆదాయం పెంచే మార్గాలను సూచించానని గుర్తు చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన 'జయహో బీసీ' సదస్సులో ఆయన మాట్లాడారు.

"తెదేపా ప్రభుత్వ హయాంలో ఆదరణ కార్యక్రమంతో బీసీలను ఆదుకున్నాం. 90 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు పరికరాలు అందజేశాం. 125 కులాలకు ఆర్థికసాయం చేసిన పార్టీ తెదేపా. కార్పొరేషన్ల ద్వారా రూ.3,500 కోట్లు ఖర్చు చేశాం. రూ.75వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి.. నాలుగేళ్లలో బీసీలకు ఒక్క రూపాయి అయినా జగన్ ఇచ్చారా? కార్పొరేషన్లు పెట్టి నిధులు లేకపోతే లాభమేంటి?రూ.వందల కోట్ల విలువ చేసే పరికరాలను వైకాపా ప్రభుత్వం గోదాముల్లో ఉంచేసింది. వాటిని తుప్పు పట్టేలా మార్చారు తప్ప పేదలకు ఇవ్వలేదు.

వైకాపా ప్రభుత్వం రాగానే 34 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను రద్దు చేశారు. బీసీ భవనాలను కూడా పూర్తిచేయలేకపోయారు కానీ.. మూడు రాజధానులట! రాష్ట్రానికి అమరావతి ఒకటే రాజధాని.. దాన్ని పూర్తి చేస్తాం. బీసీలకు ఏం చేశారని వైకాపా నేతలు సాధికార యాత్ర చేపడుతున్నారు?" అని చంద్రబాబు నిలదీశారు.

**విశాఖ సమాచారమ్**
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

# అంగరంగ వైభవంగా సామూహిక గృహ ప్రవేశాలు, రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** టిడ్కో గృహప్రవేశాల పండుగలో లబ్ధిదారుల పట్టాల పంపిణీకి విశిష్ట అతిథిగా విచ్చేసిన ముఖ్య అతిధి,మాజీ టీటీడీ చైర్మన్ ఉమ్మడి ఉత్తరాంధ్రా జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్,నేటి ప్రారంభకులు వై.వి.సుబ్బా రెడ్డి కి, అనకాపల్లి శాసన సభ్యులు,రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,మౌలిక సదుపాయాల శాఖా మంత్రి వర్యులు గుడివాడ అమర్నాథ్ కి,స్థానిక పార్లమెంట్ సభ్యులు శ్రీమతి.భీసెట్టి సత్యవతి ,అనకాపల్లి నియోజక వర్గ సమన్వయకర్త మలసాల భరత్ ,టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ కి ఇతర ముఖ్య ప్రజా ప్రతినిధులు,అధికారులు అందరకీ ఘనస్వాగతం పలుకుతూ ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన టిడ్కో లబ్ధిదారులు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.నేటి అనకాపల్లి పట్టణం (2744 గృహాలతో కలిపి) గృహప్రవేశాలు జరిగిన పట్టణాలలో 31 వ పట్టణంగా మొత్తంగా కలిపి 85000 టిడ్కో గృహాలను నేటివరకు లబ్ధిదారులకు అందించడం జరిగింది.పేదలకు సామాజిక గౌరవం కల్పించిన అభినవ ముఖ్యమంత్రివై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కి హర్షధ్వానాల మధ్య కృతజ్ఞతలు తెలుపుతూ జగనన్న ఫ్లెక్సీకు పాలాభిషేకం చేసిన టిడ్కో లబ్ధిదారులు.ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అధికారిక పర్యటనలో భాగముగా నేడు అనకాపల్లి,సత్యనారయణ పురంలో నిర్మించిన 2744 వై.ఎస్.ఆర్.జగనన్న నగర్ జి౦3 గృహ సముదాయాల ప్రారంభోత్సవమునకు విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి , ప్రత్యేక అతిధి,మాజీ టీటీడీ చైర్మన్ఉమ్మడి ఉత్తరాంధ్రా జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్, నేటి ప్రారంభకులు వై.వి.సుబ్బారెడ్డి కి, అనకాపల్లి శాసన సభ్యులు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,మౌలిక సదుపాయాల శాఖా మంత్రి వర్యులు గుడివాడ అమర్నాథ్ కి,పార్లమెంట్ సభ్యులు. భీసెట్టి సత్యవతి, అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మల సాల భరత్ ఇతర ముఖ్య ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి (ఐ.ఏ.ఎస్) మునిసిపల్ కమిషనర్ ఎస్.వి.రమణ , టిడ్కో బోర్డ్ డైరెక్టర్స్ శ్రీమతి నాగేశ్వరమ్మ ఖండాపు గోవిందరావు ముఖ్య అధికార యంత్రాంగం మరియు ఇతర ముఖ్య నాయకులు తో కలిసి టిడ్కో గృహాల ప్రారంభోత్సవము ఇళ్ళ స్థల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. లబ్ధిదారులను ఉద్దేశించి వై.వి.సుబ్బా రెడ్డి మాట్లాడుతూ నేడు ఈ అనకాపల్లి సత్యనారయణ పురంలో 2296 మంది లబ్ధిదారులకు కేవలం ఒక్క రూపాయికే 12లక్షలు విలువ చేసే సొంత ఆస్థిని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు అక్కా చెల్లెమ్మల పేరిట ఉచిత రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం పేదల పట్ల మన ప్రభుత్వంనకు వున్నటువంటి చిత్త శుద్ధి అని లబ్ధిదారులకు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో వారినే మరలా ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలని లబ్ధిదారులను కోరడం జరిగింది.చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రము మొత్తము మీద 1,43,600 మంది 300 చదరపు అడుగుల ఇళ్ళ లబ్ధిదారులకు మోపిన ఆర్థిక భారాన్ని పూర్తిగా మాఫీ చేస్తూ నేడు ఆ లబ్ధిదారులకు కేవలం ఒక్క రూపాయికే అన్ని హక్కులతో ఇళ్ళు ఇవ్వడం తద్వారా 9406 కోట్ల మేరకు ఆర్థిక ప్రయోజనము చేకూర్చడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే గత ప్రభుత్వం మోపిన ఆర్థిక భారములో 2.62లక్షల మంది టిడ్కో లబ్ధిదారులకు సబ్సిడిల రూపములో 11672 కోట్లు,ముందస్తు వాటా ధనము చెల్లింపులో యాభై శాతం రాయితీగా 482 కోట్లు, ఉచిత రిజిస్ట్రేషన్ల రూపములో 1200 కోట్లు, పాటు,మౌలిక వసతులకు మరో 3247 కోట్ల రూపాయలు, సబ్సిడీ మొత్తంగా చూస్తే 16,601కోట్ల భారాన్ని ప్రభుత్వమే బరించే విధముగా మీరు ఆశీర్వదించిన మన జగనన్న ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేయడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలందరీ సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఈ ప్రభుత్వం ధ్యేయమని రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం ప్రజలందరి విజయమని అభివర్ణిస్తూ.. ఇటువంటి ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు,దీవెనలు ఉండాలని ఆకాంక్షించడం జరిగింది.ప్రారంభించిన గృహాలు లో లబ్ధిదారులు కు వస్త్రాలు అందజేయుట జరిగింది.బృహత్తర కార్యక్రమంలో భాగముగా టిడ్కో ఛైర్మన్ గారు మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం అనేది అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని తెలియజేస్తూ టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులకు సంబంధించి చేకూరినటువంటి ఆర్థిక ప్రయోజనం మొత్తము ప్రభుత్వమే భరించే విధముగా నిర్ణయం తీసుకోవడం అనేది పేదల పట్ల ముఖ్యమంత్రికి ఉన్నటువంటి అభిమానంనకు నిదర్శనమని తెలియజేయడం జరిగింది, జనవరి 2024 నెలాఖరు నాటికి రాష్ట్రం మొత్తంమీద సుమారుగా 1.5 లక్షల గృహాలను లబ్ధిదారులకు అందించే విధంగా కార్యాచరణను రూపొందిస్తున్నామని తెలియజేయడం జరిగింది. ఈ బృహత్తర కార్యక్రమంలో టిడ్కో సి ఈ వెంకటేశ్వర్ రావు ఎస్.ఈడి.నరసింహ మూర్తి , రామి రెడ్డి ఎక్జిక్యూటివ్ ఇంజనీరింగ్ .డి.సుధాకర్ ,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఉమా మహేశ్వరి ,శ్రీమతి.సంధ్యా రాణి వారి సహచర ఇంజనీరింగ్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, సి.ఎల్.టి.సిలు, ఉమెన్ ఎంపవర్మేన్ట్ స్పెషలిస్ట్ ,పెద్ద ఎత్తున ఇళ్ళ లబ్ధిదారులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పెద్ద ఎత్తున స్థానిక కార్యకర్తలు,జగనన్న అభిమానులు, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## (మొదటి పేజీ తరువాయిలు)

### అనకాపల్లిలో టిడ్కో గృహాల పంపిణీ

చేస్తున్నారని కేవలం ఒక్క రూపాయికే గృహాలు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా ఇళ్ళ రిజిస్ట్రేషన్ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని అమర్నాథ్ తెలియజేశారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో హడావిడిగా ఇళ్ళు నిర్మించి ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకుండా లబ్ధిదారులకు అందజేయాలని చూసిందని అమర్నాథ్ అన్నారు. తమ ప్రభుత్వం దీనికి భిన్నంగా కాలనీలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి గేటెడ్ కమ్యూనిటీ కాలనీలుగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని చెప్పారు. సత్యనారాయణపురం కాలనీలో త్వరలోనే పాఠశాల, వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. అంతేకాకుండా సుమారు రెండున్నర కోట్ల రూపాయలు వ్యయంతో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కూడా నిర్మించనున్నామని తెలియజేశారు. అలాగే ఏం.ఎం.ఎల్. కాలేజ్ నుంచి బంగారు మెట్టు వరకు 32 కోట్ల రూపాయల ఖర్చుతో రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. తుమ్మపాల, జగన్నాధపురం, పిసినికాడ తదితర ప్రాంతాలలో జగనన్న ఇళ్ల కాలనీలు నిర్మిస్తున్నామని చెప్పారు. కాగా కోడూరు, మామిడి పాలెంలో 6,000 మందికి సెంటు భూమిలో ఇళ్ల నిర్మించి ఇచ్చామని మంత్రి తెలియజేశారు

జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చిన తర్వాత వచ్చిన ఇప్పటివరకు ఆయన ఇచ్చిన హామీలలో 99.5% హామీలు అమలు చేశామని అమర్నాథ్ స్పష్టం చేశారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా మద్దతుగా నిలిచి తిరిగి వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లి ఎంపీ బీసెట్టి సత్యవతి మాట్లాడుతూ

రాష్ట్రంలోని అతిపెద్ద టిట్కో కాలనీ అనకాపల్లిలో ఉండడం పట్ల తను ఎంతగానో గర్వపడుతున్నానని అన్నారు.

అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమితులైన మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఈ మేలుకు లబ్ధిదారులు ఆయన రుణం తీర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టిట్కో చైర్మన్ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్

నిపుణులైన 19మంది న్యాయ నిర్ణేతలను ప్రత్యేకంగా అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఎంపికచేసి పంపనుంది.ది అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ(ఏఐయూ) కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, ఏయూ సమన్వయంతో నిర్వహిస్తోంది.

యూత్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభం అవుతుంది. సాంస్కృతిక ర్యాలీ మధ్యాహ్నం 3 గంటలకు ఏయూ పరిపాలనా భవనం నుంచి ప్రారంభమవుతుంది. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో, సంగీత వాయిద్యాలతో పాల్గొంటారు. ఈ ర్యాలీ ఏయూలోని పలు విభాగాల మీదుగా బీచ్‌రోడ్డులోని కన్వెన్షన్ సెంటర్ వరకు సాగుతుంది.

సాంస్కృతిక పోటీలకు ఏయూలోని మూడు వేదికల్లో ఏర్పాట్లు పూర్తిచేసారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్, సాగరిక ఏసీ ఆడిటోరియం, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్‌లలో ఈ పోటీలు జరుగుతాయి. విజేతలకు ఈ నెల 9వ తేదీన నిర్వహించే కార్యక్రమంలో బహుమతులను ప్రధానం చేస్తారు. పోటీలలో పాల్గొనే ప్రతీ విద్యార్థికి సర్టిఫికేట్, మెడల్‌ను ప్రధానం చేస్తారు.

**సంగీత విభాగంలో....**

క్లాసికల్ ఓకల్ సోలో (హిందుస్తానీ, కర్ణాటక), క్లాసికల్ ఇనుస్ట్రుమెంటల్ సోలో (పెర్కషన్), క్లాసికల్ ఇనుస్ట్రుమెంటల్ సోలో(నాన్ పెర్కషన్), లైట్ ఓకల్(ఇండియన్), వెస్ట్రన్ ఓకల్(సోలో), గ్రూప్ సాంగ్ (ఇండియన్), గ్రూప్ సాంగ్ (వెస్ట్రన్), ఫోక్ ఆర్కెస్ట్రా, వెస్ట్రర్ ఇనుస్ట్రుమెంటల్ (సోలో) విభాగాలలో పోటీలు నిర్వహిస్తారు.

**నృత్య విభాగంలో....** ఫోక్-ట్రైబల్ డాన్స్, క్లాసికల్ డాన్స్ విభాగాలో పోటీలు నిర్వహిస్తారు.

**లిటరరీ ఈవెంట్స్....** వీటిలో క్విజ్, ఎలక్యూషన్, డిబేట్ పోటీనలు జరుపుతారు.

**థియేటర్ విభాగంలో....** రంగస్థల విభాగంలో వన్ ఏక్ట్ ప్లే, స్కిట్స్, మైమ్, మిమిక్రీ విభాగాలలో పోటీలు జరుగుతాయి

**ఫైన్‌ఆర్ట్స్ విభాగంలో....** ఫైన్ ఆర్ట్స్ విభాగంలో స్పాట్ పెయింటింగ్, కొల్లాజ్, పోస్టర్ మేకింగ్, క్లే మోడలింగ్, కార్టూనింగ్, రంగోలీ, స్పాట్ ఫోటోగ్రఫీ, ఇనస్టలేషన్, మెహందీ పోటీలను నిర్వహిస్తారు.

### కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల

పార్టీ కోసమే పనిచేశారు. మా నాన్న అడుగుజాడల్లోనే నడుస్తున్నా. దేశంలో అతిపెద్ద లౌకిక పార్టీ కాంగ్రెస్. కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదనే తెలంగాణ ఎన్నికల్లో వైతెపా పోటీ చేయలేదు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడటం మా నాన్న కల. అది నెరవేర్చడానికి మనస్ఫూర్తిగా పనిచేస్తాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా శక్తివంచన లేకుండా కృషిచేస్తా" అని షర్మిల అన్నారు.

కాంగ్రెస్‌లో షర్మిల చేరిన నేపథ్యంలో ఆమెకు పార్టీ ఏ బాధ్యతలు అప్పగిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఏఐసీసీలో పదవి ఇస్తారా? ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగిస్తారా? అనేదానిపై జోరుగా ఊహాగానాలు కొనసాగుతున్నాయి.

### సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని ద.మ.రైల్వే శాఖ అధికారల్ను ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక రైళ్లలో అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభించారు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా నేరుగా రైల్వే బుకింగ్ కేంద్రాలకు వెళ్లి ఈ ప్రత్యేక రైళ్లలో ప్రయాణాలకు టికెట్లను రిజర్వ్ చేసుకోవచ్చు.

### సాగర పరిక్రమతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

ఇచ్చారు. కిసాన్ క్రెడిట్ కార్డు అనేది అంతకుముందు వ్యవసాయం వరకు ఉండేదని, ఇప్పుడు మత్స్యకారులకు కూడా పెద్ద ఎత్తున కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేస్తున్నామని గుర్తు చేశారు. ప్రధానమంత్రి మత్యసంపద యోజనలో మొత్తం మీద అన్ని రాష్ట్రాల కన్నా ఎక్కువ అనుమతులు, ఎక్కువ సబ్సిడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిందన్నారు.

తొలుత కేంద్ర,రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రులు, శాసన మండలి సభ్యులు ఫిషింగ్ హార్బర్ లోని 11వ జెట్టీ వద్ద గల జెట్టీలను పరిశీలించారు. అనంతరం 39 మంది మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు (కేసిసి) ద్వారా రూ.23.50 లక్షల రుణాల నమూనా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ఒక చేపల రవాణా వాహనం, ఐస్ బాక్సులు కలిగిన 23 ద్విచక్ర వాహనాలు, 27 ఫిష్ ఆంధ్రా యూనిట్లు, 4 లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్ యూనిట్లు, 10 ఓపెన్ సీ కేజెస్ యూనిట్లను వెరసి 70 మంది మత్స్యకారులకు సబ్సిడీపై యూనిట్లను కేంద్ర సహాయ మంత్రి, రాష్ట్ర మత్స్య శాఖ మంత్రితో కలిసి పంపిణీ చేశారు.

రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల కోసం పెట్టిన సాగర పరిక్రమ ఎంతో గొప్ప కార్యక్రమమని అన్నారు. దేశంలో గుజరాత్ తర్వాత రెండో అతిపెద్ద తీర ప్రాంతం ఆంధ్ర ప్రదేశ్ అన్నారు. గుజరాత్ లో మొదలు పెట్టిన ఈ కార్యక్రమం ఇక్కడి వరకు వచ్చిందన్నారు. ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో ప్రతి జిల్లాలో కూడా ఒక హార్బర్ కట్టించుకుంటున్నటువంటి ఘనత మన ప్రభుత్వానికి లభించిందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో మత్స్యకారులు మరింత అభివృద్ధి చెందాలని కోరారు. కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రతి ఒక్కరూ పొంది, వారు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.

కేంద్ర మత్స్య శాఖ జాయింట్ సెక్రటరీ నీతూ ప్రసాద్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం సాగర్ పరిక్రమ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మత్స్యకారుల అవసరాలు తీర్చుకోవాలని సూచించారు. ఆర్.బి.ఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎటువంటి పూచికత్తు లేకుండా కే.సి.సి ద్వారా రూ.1.60 లక్షల వరకు ఋణం పొందవచ్చాన్నారు. అధిక వడ్డీలకు రుణలు పొందేవారికి ఇది ఎంతో ఉపయుక్తకరమన్నారు. కేవలం 7శాతం వడ్డీతో అందులో 4శాతం వడ్డీ ప్రభుత్వ రుణమాఫీ ఉంటుందని పేర్కొన్నారు. మత్స్యకారులకు రుణాల మంజూరులో ఎటువంటి అలసత్వం వహించరాదని ఎల్.డి.ఎం శ్రీనివాసరావుకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, మత్స్య శాఖ కమిషనర్ కే. కన్నబాబు, రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చందర్, స్థానిక కార్పొరేటర్ చెన్న జానకిరామ్, మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు షేక్ లాల్ మొహమ్మద్, సహాయ సంచాలకులు ఎం. విజయక్రిష్ణ, ఎఫ్.డి.ఓ ఎం. ఆర్. ఆశాజ్యోతి, వివిధ మత్స్యకార సహకార సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 05-01-2024

# అజ్ఞానం

అజ్ఞానం ఆనందాన్ని కలిగిస్తుందా? ఒక వేళ అది నిజమే అయితే, ఆ ఆనందం ఎప్పటివరకు నిలుస్తుంది? కృష్ణుడు అర్జునుడి అజ్ఞానాన్ని తొలగించడానికి ఎన్నో విధాలుగా భోదచేస్తాడు.

జ్ఞానం అనే కత్తితో నీలో చెలరేగే సందేహములను నరికెయ్యి. అలా నిరుత్సాహంగా కూలబడకు. లే!! ఆయుధం పట్టు. నీవు క్షత్రియుడవు. క్షత్రియ ధర్మం అయిన యుద్ధం చెయ్యి. నీవు చేసే కర్మ అంటే యుద్ధము నిష్కామంగా ఆచరించు. నీకు బంధనములు అంటవు. ఇదీ పరమాత్మ బోధ. ఎక్కడ చూసినా అజ్ఞానం కర్ర పట్టుకుని పెత్తనం చలాయిస్తూ ఉంటుంది. జ్ఞానం కోసం వెదికే వాళ్లు కూడా అజ్ఞానం వలలో పడి గిలగిల కొట్టుకుంటూ ఉంటారు. మాయ నియమించుకున్న అత్యంత వినయం కలిగిన సేవకురాలు అజ్ఞానం. అజ్ఞానం నిర్వహిస్తున్న బాధ్యతల తీరు తెన్నులు చూస్తుంటే, శ్రీరాముడిని అడవుల పాలు చేసిన కైకకు సాయం చేసిన కుబ్జ అనే సేవకురాలు గుర్తుకు వస్తుంది. శిశువును మాయ కప్పేసినట్లు, చెరువులో నీటిని గుర్రపు డెక్క కమ్మేసినట్లు- జ్ఞానాన్ని అజ్ఞానం కనపడకుండా చేస్తోంది... అజ్ఞానమే జ్ఞానం అన్న భ్రమనూ కలిగిస్తోంది. మిడిమిడి జ్ఞానం కూడా అజ్ఞానమే. ఇది చాలా ప్రమాదకరం. అహంకార పూరిత జ్ఞానమూ అజ్ఞానమే. ఇది వినాశనానికి హేతువు. ఇది అజ్ఞానంలో ఉండి విజ్ఞానం గురించి మాట్లాడుతున్నామని పండితులుగా చలామణీ అయ్యేవారూ తెలుసుకోలేరు. వీళ్లు భగవద్గీత చెప్పిన పండితులు కారు.

అజ్ఞానం కబంధ హస్తాల్లో చిక్కుకుని ప్రపంచమే విలవిల్లాడే పరిస్థితి వస్తూ ఉంటుంది. దీనికి కారణం యుగ ధర్మాలు. కాలం, ప్రకృతి ఈ రెండూ అజ్ఞానం ఆడిస్తున్న నాటకానికి సహకరిస్తూ ఉంటాయి. వీటికి సూత్రధారి మాయ. ఆ మాయ శ్రీకృష్ణుడి అధీనంలో ఉంటుంది. మనం మాయ వశమై ఉంటాం. ఇదొక విష వలయం. అజ్ఞానం ఆనందం కలిగిస్తూ ఉన్నా ఏ పుణ్యాత్ముడికో దీని మోసం బోధపడుతూ ఉంటుంది. అజ్ఞానం పైన విరక్తి కలిగి, జ్ఞానం కోసం వెంపర్లాడుతూ ఉంటాడు. కాని, అంత తేలిగ్గా అజ్ఞానం పక్కకు తప్పుకోదు. నిన్ను జ్ఞానవంతుడిని చెయ్యడానికి ససేమిరా అంగీకరించదు. జ్ఞానం అంటే సత్యం. ఏది తెలిస్తే, తరవాత ఇంకొకటి తెలుసుకోవడానికి మిగలదో అదే నిజమైన జ్ఞానం. అజ్ఞానం మధ్యలో బతుకుతుండగా జ్ఞానోదయం కావడమే విచిత్రాల్లోకెల్లా విచిత్రం. అందుకే బుద్ధుడు అంటాడు- ఈ అజ్ఞాన ప్రపంచంలో, బురదలో పద్మంలా వికసించాను అని.

అజ్ఞానం రాజ్యమేలుతూ ఉంటుంది. ఇప్పుడే కాదు. ఎప్పుడైనా... చీకటిలో ఉన్నా, సూర్యుడి వైపు మొహం తిప్పుకొని వెలుగు మన మీద పడేటట్లు చూసుకోవాలి. ఎవరో వచ్చి నిన్ను వెలుగులోకి తీసుకు రారు. ఏ స్థితిలోనూ ప్రహ్లాదుడు, తండ్రి అజ్ఞాన ఆధిపత్యాన్ని అంగీకరించలేదు. హరిని సర్వశక్తిమంతుడిగా తెలుసుకుని, ప్రాణ త్యాగానికీ సిద్ధపడి జ్ఞానానికి మోకరిల్లి చరిత్రలో నిలిచిపోయాడు. చూసేవన్నీ అందంగా ఉంటాయి. ఆకర్షణ కలిగిస్తూ ఉంటాయి. అవన్నీ జ్ఞాన మకరందాలని భావించకూడదు. అందులో మునిగిపోయి అవే జీవన గమ్యంగా తీర్మానించుకోకూడదు. విలాసంగా విచ్చలవిడిగా బతుకుతుంటే... దానికి కారణం అజ్ఞానమని తెలుసుకోవాలి. వినయంగా, నిరాడంబరంగా జీవిస్తుంటే దానికి కారణం జ్ఞానమని గ్రహించాలి. ఏభై ఏళ్లనుంచి చీకటి తాండవిస్తున్న గదిలోకి వెలుగు తీసుకు రావాలంటే, ఏభై ఏళ్లు పట్టదు. ఒక చిన్న కిటికీ తెరిస్తే చాలు. లేదా చిన్న దీపకళిక వెలిగించినా చాలు. వెంటనే వెలుగుతో ఇల్లంతా నిండిపోతుంది! మీరు ఒక ఎత్తైన భవంతి మీద నుండి కిందికి పడితే అది చాలా ఆనందంగా ఉంటుంది. ఎందుకంటే అజ్ఞానం పరమానందం. కానీ అది మీరు నేలని తాకేంత వరకే, ఆ కొన్ని క్షణాలే. కాబట్టి మూర్ఖులు ఆనందంగా ఉండగలరు. కానీ, అది జీవితం వారిని ఏదో ఒక విధంగా ఇబ్బంది పట్టనంత వరకే, సాధారణంగా జీవితం వారిని ఇబ్బంది పెడుతుంది. ఒక వేళ జీవితం వారిని ఇబ్బంది పెట్టకపోతే, మరణం తప్పకుండా ఇబ్బంది పెడుతుంది.

అజ్ఞానము వలన పుట్టేవి ఏమిటి అంటే సంశయాలు, మోహము, మొదలైనవి అజ్ఞానం నుండి పుడతాయి. మనలో ఉన్న సకల దుర్గుణములు, అనుమానాలు, దుష్టసంకల్పాలకు మూలము మనలో ఉన్న అజ్ఞానమే. అజ్ఞానము అంటే ప్రతిదానినీ దాని వాస్తవిక స్వరూపంతో కాకుండా మనం అనుకున్నట్టు మనకు అనుకూలంగా అర్థం చేసుకోవడం. అంటే నిజాన్ని తెలుసుకోకుండా మన బుర్రలో ఉన్న ఆలోచనల ప్రకారం ఎదుటి దాన్ని నిర్ణయించడం. ఎలా అంటే అన్నీ మనకు అనుకూలం అవుతాయని భ్రమపడటం. అన్నీ మనకే కావాలని అనుకోవడం. అన్నిటికీ నేనే మూలం నావలననే జరుగుతున్నాయి. అని భావించడం. "జ్ఞానాసినా" అంటే మనలో ఉన్న అజ్ఞానాన్ని జ్ఞానము అనే కత్తితో నరికెయ్యాలి. అంటే జ్ఞానము కత్తి లాంటిది. అది అజ్ఞానాన్ని కోసేస్తుంది. చీకటి పోవాలంటే వెలుగు రావాలి. అజ్ఞానం పోవాలంటే జ్ఞానము అనే కత్తి కావాలి.

ఆ జ్ఞానాన్ని సంపాదించడానికి "యోగమతిష్ట" అంటే యోగమును ఆచరించాలి. అంటే నిష్కామ కర్మ యోగమును అవలంబించాలి. మనలో ఉన్న అజ్ఞానం, సందేహములు పోవడానికీ, జ్ఞానం రావడానికీ, అవసరమైనది నిష్కామ కర్మయోగము. ఎటువంటి సంగము అంటే ఎలాంటి స్వలాభాపేక్ష కానీ ఏదో ఒకటి ఆశించినట్టు కాకుండా నిస్వార్థంగా, కర్తృత్వభావన లేకుండా, ఏకాగ్రచిత్తంతో అంటే పని మీద మాత్రమే మనసు పెట్టి కర్మలు చేయడం. వీటిని ఆచరిస్తే ఎటువంటి కర్మబంధనములు అంటవు. అంటే ఆ పని తాలూకూ పాపం, పుణ్యం అనేవి మనిషిని వెంటాడవు.

అందుకే ఓ అర్జునా! నేను యుద్ధం చేస్తే నా చేతుల్లో వీళ్లంతా మరణిస్తారు. వర్ణ సంకరం అవుతుంది. ఆ పాపం నేను భరించలేను. అందుకని నేను యుద్ధం చేయను. సన్యాసం తీసుకుంటాను, భిక్షాటన చేసి జీవిస్తాను. ఈ రక్తపు కూడు తినలేను అనే పనికిమాలిన మాటలు కట్టిపెట్టి 'ఉత్తిష్ఠ' అంటే లే, ఆయుధం పట్టు, నిష్కామంగా, కర్తృత్వభావన లేకుండా యుద్ధం చెయ్యి ఫలితాన్ని పరమాత్మకు వదిలిపెట్టు అని ప్రబోధించాడు కృష్ణుడు. ఇదే ప్రతి మనిషి తను చేసే పనికి అన్వయించుకోవాలి అప్పుడు అలా చేసిన మనిషికి ఆ కర్మ తాలూకూ ఫలాలు జన్మజన్మనూ వెంబడించవు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ఇ-టెండరు ప్రకటన నెం. eT-NORTH-WAT-42-2023, తేది: 28.12.2023

పని పేరు: సీనియర్ డివిజనల్ ఇంజనీరు/నార్తు/ వాల్తేరు డివిజన్ వారి పరిధిలో రాయపూర్-విజయనగరం లైను మరియు కోరాపుట్-రాయగడ లైను నందు బైగూడ-లక్ష్మీపూర్ రోడ్ స్టేషన్ల మధ్య 1.396 TKM రౌలి- లెల్లిగుమ్మ స్టేషన్ల మధ్య 1.515 TKM, పార్వతీపురం-సీతానగరం స్టేషన్ల మధ్య డౌన్ లైను 1.300TKM దూరంనకు ప్రస్తుతమున్న 60KG 90 UTS రైల్స్‌ను కొత్త 60 KG 110 UTS రైల్స్‌తో త్రూ రైల్ రిన్యూవల్ (ప్రైమరీ)కు సంబంధించి వివిధ పి.వే పనులు నిర్వర్తించుట మరియు త్రూ టర్నవుట్ రిన్యూవల్ (TWS+WCMSC)-66 సెట్లు, త్రూ టర్నవుట్ రిన్యువల్ (TSR)-39 సెట్లు, SEJ-04 సెట్లు & గ్లూడ్ జాయింట్స్-73 నెంబర్లు.

సుమారు పని విలువ: ₹ 2,29,17,958.18.

బయానా: ₹ 2,64,600/-.

పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 23.01.2024న 1500 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందురట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాఇవ్వబడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-948/O/23-24

## ముత్యాలనాయుడు సేవలను కొనియాడిన గ్రామస్తులు



కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్): గ్రామ స్వరూపాలను మరింత అందంగా తీర్చిదిద్దే ప్రయత్నం లో భాగంగా కోటపాడు మండలంలోని కురువాడ లంకవానిపాలెం, శృంగవరం, పింద్రంగి, గవరపాలెం, కొరువాడ జగన్నాధపురం, కే.అగ్రహారం, సూరెడ్డిపాలెం, సింగేంద్రపాలెం, దాలివలస గ్రామాల్లో 10.27 కోట్ల రూపాయలతో జరిగిన సుమారు 20 అభివృద్ధి పనులకు ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వ సహకారంతో మాడుగుల నియోజకవర్గ వ్యాప్తంగా ఏ పని చేపట్టిన శంఖుస్థాపన చేసిన వెంటనే పని పూర్తి చేసి వాటిని ప్రారంభించడమే ధ్యేయంగా సాగుతున్నామని డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు తెలిపారు.అభివృద్ది పనుల ప్రారంభోత్సవాల నిమిత్తం ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం వరకు నూతనంగా నిర్మాణాలను ఏకదాటిగా ప్రారంభించారు.

సుమారు 3.13 కోట్ల రూపాయలతో పింద్రంగి గ్రామ పరిసరాల్లో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్లను, 2 కోట్ల రూపాయలతో నిర్మించిన పింద్రంగి గ్రామం నుండి ముసిరాం, కొత్తభూమి వెళ్లే రోడ్డు వరకు బీ.టీ రోడ్డును, ?63 లక్షల రూపాయలతో నిర్మించిన పింద్రంగి గ్రామం నుండి దీక్షితుల అగ్రహారం, గవరపాలెం వెళ్లే బీ.టీ రోడ్డును, 30 లక్షల రూపాయిల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులలో బీసీ కాలనీ మరియు జాగరపు వారి కల్లాలు దగ్గర CC రోడ్లు ను, 20 లక్షల రూపాయలతో లంకవానిపాలెం గ్రామంలో అంతర్గత CC రోడ్లను ప్రారంభి అయా దారుల్లో పర్యటించారు. అనంతరం నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సచివాలయాలను, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, నూతనంగా నిర్మించిన మంచి నీటి ట్యాంకు ఇంటింటి కుళాయిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, పలువురు ప్రజాప్రతినిధులు, మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాళ్లవలసలో అవ్వ తాతల పెన్షన్ పండగ




భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు తో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా తాళ్లవలస పంచాయతీ నాయకులు ఆధ్వర్యంలో నూతన పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం కి విచ్చేసిన అవంతి కి జై జగన్ జై అవంతి నినాదాలు తో అడుగడుగునా తాళ్లవలస పంచాయతీ ప్రజలు నాయకులు అభిమానులు సాదర స్వాగతం పలకడం జరిగింది.

భీమిలి మండలం నుంచి 4000 వేలకు పైగా ప్రజలు హాజరై జగనన్న పాలనకు మద్దతు తెలపడం జరిగింది.

వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజలను మీ అభిప్రాయం తెలుపమని అవంతి అడగగా గత ప్రభుత్వాలు మా పేదలను కేవలం ఓటు బ్యాంకు గానే చూసాయి తప్పా మాకు చేసింది ఏమీ లేదు నేటి వైసిపి పాలనలో మేమంతా సంతోషం గా ఉన్నామని ప్రజలు సంతోషం తో హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

అనంతరం అవంతి లబ్ధిదారులతో ప్రజలు తో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటు పడితే వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం విద్య వైద్యం కి అతి ప్రాముఖ్యత ను ఇచ్చి దానితో పాటు గా ప్రజలు సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని గత ప్రభుత్వం లో పేదోడు ఏడిస్తే జగనన్న ప్రభుత్వం లో ఉన్నోడు ఏడుస్తున్నాడని కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రజలు పార్టీ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగకుండా వాలంటీర్ల ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందించడం జరుగుతుంది అని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు గా చూసి అన్ని వర్గాల కు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అలాంటి నాయకుడే మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా అంతేకాక ఆయన మహిళ అక్క చెల్లెళ్ళు కు పదవుల్లో పెద్దపీట వేయడం తో పాటు వారికి పలు పథకాలు పెట్టి చిరు వ్యాపారులు గా చేసి వారి కాళ్ళమీద వారు నిలబడి యజమానురాలు గా చేసిన గొప్ప ఘనత జగనన్న దే అని,కడుపులో ఉన్న బిడ్డ నుంచి రెపో మాపో అంటూ కాటికి కాళ్ళు చాటుకున్న పండు ముదుసలి వరుకూ కావాల్సిన సుభిక్ష వంతమైన పాలన అందించారని,మీకు అన్నం పెట్టే నాయకుడు కావాలో సున్నం పెట్టే నాయకుడు కావాలో మీకు మీరుగా ఆలోచించు కొని ఓటు వేసే ఒక్క రోజు లేనిపోని వాటికి ఆశ పడి లోబడకుండా పేదలకు మంచి చేస్తున్న జగనన్న లాంటి నాయకుడు కి మద్దతు గా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఫ్యాన్ గుర్తు పై ఓటేసి భీమిలి లో నా గెలుపుకు తోడ్పాడాలని ముఖ్యమంత్రి జగనన్న పాలనలో ఈ నాలుగున్నర ఏళ్ళలో 1000 కోట్లు కు పైగా సంక్షేమం అభివృద్ధి క్రింద వ్యచ్చించడం జరిగింది అని గతంలో కంటే ఇప్పుడు భీమిలి ఎలా ఉందో మీకు తెలుసు రాబోయే కాలంలో భీమిలి ని అంచెలంచెలుగా మరింత అభివృద్ధి పథంలో నడుపుతామని పిలుపునిస్తూ మాట్లాడారు.

అనంతరం నూతన పెన్షన్ లు ను లబ్దిదారులు కు అవంతి చేతులు మీదుగా అందివ్వడం జరిగింది.

అనంతరం 4000 పైగా ప్రజలకు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు ను అవంతి చేతులు మీదుగా వడ్డింపు కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, పెదబాబు, ఎంపీపీ వాసు రాజు, జడ్పిటిసి గాడు వెంకటప్పడు, మండల పార్టీ ప్రెసిడెంట్ గాడ్ శ్రీను, వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, భీమిలి మండల యూత్ ప్రెసిడెంట్ చిల్ల హరి, తాళ్లవలస పంచాయతీ సర్పంచ్ బోని జగ్గమ్మ సన్నిబాబు, ఉప సర్పంచ్ సింగ పూర్ బుజ్జి రాజు, తాళ్లవలస పంచాయతీ వై ఎస్ ఆర్ సి పి పార్టీ ప్రెసిడెంట్ అక్రమాని అప్పలనాయుడు, 3వ వార్డు మెంబర్ ఎరుసు గోవిందరెడ్డి , ప్రభుత్వ అధికారులు - భీమిలి మండలం శ్రేణులు - సచివాలయం సిబ్బంది వాలంటీర్లు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు కార్యకర్తలు మొదలగున వారు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్యాబ్లు పంపిణి చరిత్రలో నిలిచిపోతుంది : ఎంపీపీ



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): చరిత్రలో ఏ ప్రభుత్వం తీసుకోని అనేక సంచలన నిర్ణయాలు సీఎం జగన్ తీసుకున్నారని ఎంపీపీ బోదెపు గోవింద్, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి అన్నారు. గురువారం నాడు ఏటికొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజ్యూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లను పంపిణీ చేశారు.వైసీపీ నాయకురాలు నగిరెడ్డి దేముడమ్మ అకాల మృతికి సంతాపాన్ని తెలుపుతూ మౌనం పాటించారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి.. ఆ రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు.నాడు-నేడు కింద ప్రభుత్వ బడుల రూపు రేఖలు మార్చి,కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా సర్కార్ బడులను తయారు చేశారన్నారు.అలానే పేద విద్యార్థులు చదువుకునే విషయం లో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా వారి కోసమే పలు పథకాలను ప్రవేశ పెట్టారని,వాటిలో భాగంగానే విడతల వారిగా విద్యార్థుల తల్లు ఖాతాల్లో అమ్మఒడి ద్వారా నిధులు నేరుగా జమ చేయడంతో పాటుగా, విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేసి,వారందరి భవిష్యత్ కోరుకునే మేనమామగా సీఎం జగన్ తోడు ఉంటున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సూర్యనారాయణ, ఇతర సిబ్బంది, వైసిపి మండల పార్టీ కన్వీనర్ కొల్లి త్రినాధ్,వైసీపీ నాయకులు వీసం వాసు, విశ్వేశ్వర రావు, దేవరపల్లి రమణ, మొల్లేటి ప్రసాద్,వీసం బంగారు బాబు,రమణ,శ్రీను,అప్పారావు,కుమారి, సత్తిబాబు,అంజూరి నాగేశ్వరరావు, సత్యనారాయణ, అప్పలనాయుడు, వెంకునాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు పర్యటన



విజయనగరం: రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు గురువారం జిల్లాలో పర్యటించారు. డెంకాడ మండలం గుణుపూరు పేట, పెద్ద తాడివాడ గ్రామాల్లోని రేషన్ డిపోలను ఆయన తనిఖీ చేశారు. డిపోల్లో స్టాకును, సరుకుల నాణ్యతను పరిశీలించారు. స్టాక్ బోర్డులను సక్రమంగా నిర్వహించాలని, కచ్చితంగా వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. పెద్ద తాడివాడ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి భోజనం నాణ్యత, రుచి పై ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా పిల్లలకు వివరించారు. ఎండియు వాహనం ద్వారా జరుగుతున్న రేషన్ సరుకుల పంపిణీను తనిఖీ చేశారు. సరుకులు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుతున్నదీ లేనిది ఆరా తీశారు. ఈ పర్యటనలో డిప్యూటీ తాసిల్దార్ కొట్నాన శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ లో ఫిబ్రవరి 2న ఎలక్షన్ కోడ్?

### మార్చి 6న ఎన్నికలు
### 3 కోట్ల 69 లక్షల మంది ఓటర్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలుస్తుంది. 2024 ఫిబ్రవరి 2న ఎన్నికల కోడ్ ప్రకటించే అవకాశం ఉంది. మార్చి 6న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార వేగాన్ని పెంచారు. ఏపీలో ఎన్నికల సంఘం నూతన ఓటర్ల లిస్టు తయారుచేసింది. ఎన్నికల నిర్వహణకు తన కార్యక్రమాలు ముమ్మరం చేసింది.

ఓ వైపు ఈవీఎం ల మీద అవగాహన కల్పిస్తూ, మరో వైపు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలెట్టింది. ఇక తాజాగా ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం ఏపీలో సుమారు 3 కోట్ల 69 లక్షల 33 వేల 91 మంది ఓటర్లు వున్నట్లు తెలుస్తుంది. ఇందులో పురుషుల ఓటర్లు 1,83,24,588 మంది వుండగా, మహిళలు 1,86,04,742 మంది వున్నారని తెలుస్తుంది, ఇక థర్డ్ జెండర్ ఓటర్స్ 3,761 మంది వున్నారని ఎన్నికల సంఘం లెక్కల్లో పేర్కొంది. రాష్ట్రంలో అత్యధికంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్లు వుండగా, అత్యల్పంగా నర్సాపురం నియోజకవర్గంలో వున్నారని ఎన్నికల సంఘం నిర్ధారించింది.

## జగనన్న భూ రక్షణ పథకం పాస్ బుక్‌ను రద్దుచేయాలి



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం నాడు యలమంచిలి ఆర్టీసీ కాంప్లెక్స్ వైఎస్సార్ విగ్రహం వద్ద జగనన్న భూ రక్షణ పథకం ద్వారా ఇస్తున్న పాస్ బుక్ లను రద్దు చేయాలంటూ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ జగనన్న భూ రక్షణ పథకం ద్వారా ఇస్తున్న పాస్ బుక్ లను రద్దు చేయాలని, అదే విధంగా నాణ్యమైన సాంకేతిక పరికరాలతో భూ సమగ్ర సర్వే చేయాలన్నారు. ఇప్పుడు ఇస్తున్న జగనన్న పాస్ బుక్ లతో రైతులు బ్యాంక్ లోన్ కి వెళుతుంటే చెల్లుబాటు కావట్లేదన్నారు. నిరుపయోగమైన పాస్ బుక్ అని నిర్ధారిస్తున్నారన్నారు. రైతులకు రీ- సర్వేలో నాణ్యమైన సాంకేతిక యంత్రాలతో సర్వే జరపకపోవడం వల్ల వారికి చెందిన భూమి పాసుబుక్కుల్లోకి ఎక్కే పరిస్థితి లేదని, దీనివలన రైతులుమధ్య ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయన్నారు.ఈ సమస్యపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తక్షణమే స్పందించి మరలా రీ సర్వే జరిపి రైతులకు నాణ్యమైన పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. సన్యాసిరావు, వియ్యపు రాజు, జి ఫణీంద్ర కుమార్, బి. బాల్జి, త్రినాధరావు, రమేష్, నాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంపల్లి వర్గం, మల్లాది వర్గం అని వేర్వేరు వర్గాలు ఉండవు: వెల్లంపల్లి శ్రీనివాస్

తాము గేట్లు తెరిస్తే వైసీపీలో ఉన్న వాళ్లంతా టీడీపీలోకి వస్తారని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారని... మరి ఇంతవరకు ఆయన గేట్లు ఎందుకు తెరవలేదని మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. తన నియోజకవర్గాన్ని విజయవాడ సెంట్రల్ కు మార్చడంపై స్పందిస్తూ... నియోజకవర్గం మారాలంటే ఎవరికైనా బాధగానే ఉంటుందని... కానీ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. మల్లాది విష్ణుతో కలిసి విజయవాడ సెంట్రల్ లో వైసీపీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడ వెస్ట్ లో మైనార్టీ అభ్యర్థిని పెట్టాలని పార్టీ పెద్దలు నిర్ణయించారని, అందుకే తనను సెంట్రల్ కు మార్చారని చెప్పారు. వెల్లంపల్లి వర్గం, మల్లాది వర్గం అని వేర్వేరు వర్గాలు ఉండవని... అంతా వైసీపీ వర్గమేనని చెప్పారు. ఏ పార్టీలో చేరాలనేది వైఎస్ షర్మిల ఇష్టమని... ఆమె ఏం మాట్లాడతారో వేచి చూడాల్సి ఉందని అన్నారు.

## ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒక గ్లాస్ కలబంద, ఉసిరికాయ రసంతో అద్భుత ప్రయోజనాలు



ప్రస్తుత కాలంలో 30 ఏళ్లు వచ్చిన తర్వాత శరీరంలో రకరకాల సమస్యలు మొదలవుతాయి. దీనికి ప్రధాన కారణం ప్రస్తుత అనారోగ్యకరమైన జీవనశైలి మరియు ఆహారపు అలవాట్లు.

కాబట్టి మీరు ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండాలంటే, మీ శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవడానికి ప్రయత్నించాలి. వివిధ పానీయాలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయ పడతాయి. అందులో అలోవెరా జ్యూస్ ఒకటి.

ఈ కలబంద రసం ఔషధ గుణాలతో నిండి ఉంది. ఆయుర్వేదంలో కూడా కలబంద మరియు ఉసిరికాయలు వివిధ సమస్యలకు సిఫార్సు చేయబడ్డాయి.

ఈ రెండింటిని మెత్తగా నూరి రసాన్ని కలిపి సేవిస్తే అంతర్గత అవయవాలలోని ప్రతి సమస్య తొలగిపోయి శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

**కలబంద మరియు ఉసిరికాయ జ్యూస్‌లోని పోషకాలు:** 100 గ్రాముల కలబంద ఉసిరికాయ జ్యూస్‌లో కాల్షియం, శక్తి, సోడియం, కార్బోహైడ్రేట్లు, ఐరన్, కొవ్వు, పొటాషియం, ఫైబర్ మొదలైనవి పుష్కలంగా ఉన్నాయి. ఇది కాకుండా, ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, కొలెస్ట్రాల్-తగ్గించే లక్షణాలు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, జీర్ణక్రియ లక్షణాలు, రక్తంలో చక్కెరను తగ్గించే లక్షణాలు మరియు రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు కూడా ఉన్నాయి.

**1. అల్సర్లకు చికిత్స చేస్తుంది:** అలోవెరా జ్యూస్‌లో అల్సర్‌ను నయం చేసే గుణాలు ఉన్నాయి. కాబట్టి అల్సర్‌తో బాధపడేవారు ఉదయాన్నే నిద్రలేచి ఖాళీ కడుపుతో కలబంద రసాన్ని తాగితే కడుపులోని అల్సర్‌లు నయమవుతాయి.

**2. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:** కలబంద మరియు ఉసిరికాయ రసం జీర్ణ సమస్యల నుండి ఉపశమనం పొందడంలో గ్రేట్‌గా సహాయపడుతుంది. మీరు మలబద్ధకం, కడుపు ఉబ్బరం, అజీర్ణం మొదలైన వాటితో బాధపడుతుంటే, మీరు ఉదయం నిద్రలేవగానే, ఉసిరికాయ రసంలో కలబంద జెల్‌లో కలిపి ఖాళీ కడుపుతో సేవిస్తే, వెంటనే ఉపశమనం పొందుతారు.

**3. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది:** బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు కలబంద జ్యూస్‌ని తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది మరియు గుండె మరియు మెదడు పనితీరు మెరుగుపడుతుంది.

**4. మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిది:** కలబంద రసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది చాలా మంచిది. మరియు మీరు ఈ జ్యూస్‌తో కొంత సీతాఫల రసాన్ని తాగినప్పుడు, ఇది ప్యాంక్రియాస్ యొక్క కార్యకలాపాలను ప్రేరేపిస్తుంది మరియు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ శోషణను పెంచడానికి సహాయపడుతుంది.

**5. కడుపు పురుగులు నాశనమవుతాయి:** కలబంద మరియు ఉసిరికాయ రసం కడుపులో నులిపురుగులను చంపడంలో బాగా సహాయపడుతుంది. మరి ఈ రసాన్ని కాస్త తేనెలో కలుపుకుని తాగితే పేగుల్లోని నులి పురుగులను నాశనం చేసి బయటకు పంపుతుంది.

**6. విటమిన్ సి లోపాన్ని తొలగిస్తుంది:** మీరు విటమిన్ సి లోపంతో బాధపడుతున్నారా? శరీరంలో విటమిన్ సి స్థాయిలను సులభంగా పెంచుకోవాలనుకుంటున్నారా? కాబట్టి ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో కలబంద రసం తాగండి.

**7. గొంతు బొంగురుపోవడం నుండి ఉపశమనం కలిగిస్తుంది:** గోరువెచ్చని పాలతో ఉసిరికాయ మరియు కలబంద రసాన్ని తీసుకుంటే గొంతులో కూరుకుపోయిన శ్లేష్మం క్లియర్ అవుతుంది మరియు బొంగురుపోవడం నుండి ఉపశమనం పొందుతుంది. మరి దీనికి కాస్త నెయ్యి రాసుకుంటే దగ్గు వెంటనే తగ్గిపోతుంది.

## చుండ్రుకు బంగాళాదుంప రసం





బంగాళదుంపలు అత్యంత బహుముఖ కూరగాయలలో ఒకటి. బంగాళాదుంపలు ఏ కూరగాయలతోనైనా ఉత్తమమైన కూరగాయలలో ఒకటి. ఇటువంటి బంగాళదుంపలు ఏ రకమైన వంటకైనా అనుకూలంగా ఉంటాయి. ఇది చాలా పోషకాలను తనలో దాచుకుంటుంది. అవి, బంగాళాదుంపలోని పోషకాలు. కాల్షియం, పొటాషియం, భాస్వరం, మాంగనీస్, మెగ్నీషియం, రాగి, ఫైబర్, ప్రోటీన్, ఐరన్, విటమిన్లు బి6 మరియు సి మరియు మరిన్ని. ఈ పోషకాలన్నీ చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

బంగాళాదుంపలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయని మరియు శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలను అందించవచ్చని మీ అందరికీ తెలుసు. శరీరానికే కాదు, చర్మానికి, వెంట్రుకలకు కూడా బంగాళదుంపలు ఎంతో మేలు చేస్తాయి. ఎలా అంటారా? బంగాళాదుంప రసం చర్మం మరియు జుట్టు సమస్యలకు సులభమైన పరిష్కారం. చర్మం ముడతలు, జుట్టు చిట్లడం మరియు అనేక ఇతర జుట్టు సమస్యలను నయం చేయడానికి బంగాళాదుంప రసాన్ని క్రమం తప్పకుండా ఉపయోగించడం సరిపోతుంది.

రసాయనాలు అధికంగా ఉండే ఉత్పత్తులు చర్మం మరియు జుట్టుకు చాలా హాని కలిగిస్తాయని ప్రజలు ఇప్పుడు మరింత అవగాహన కలిగి ఉన్నారు. ఫలితంగా సహజసిద్ధమైన, సేంద్రియ ఉత్పత్తులపై ప్రజల్లో మళ్లీ ఆసక్తి ఏర్పడిందని చెప్పవచ్చు. వీటికి కూడా చాలా ఖర్చు చేయాల్సి వస్తుందని చాలా మంది అనుకుంటారు.

కానీ, ఆ అవసరం లేదు. సాధారణంగా లభించే వస్తువులతో మనల్ని మనం రక్షించుకోవచ్చు. అంతేకాదు, అందమైన, ఆరోగ్యకరమైన మరియు పొడవాటి జుట్టును పొందడానికి చాలా డబ్బు ఖర్చు చేయవలసిన అవసరం లేదు. మీ ఇంటి వంటగదిలో ఉండే బంగాళదుంపలు సరిపోతాయి. బంగాళ దుంప రసం అటువంటి అద్భుతమైన మార్పును కలిగిస్తుంది.

**బంగాళదుంపలు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి:** బంగాళదుంపలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఒక కప్పు బంగాళ దుంప రసంతో, మీరు శరీరంలో కోల్పోయిన విటమిన్ సిని వెంటనే భర్తీ చేయవచ్చు. విటమిన్ సి శరీరంలో ఐరన్ శోషణకు సహాయపడుతుంది. జుట్టు పెరుగుదలకు ఐరన్ అవసరం. అందుకే జుట్టు పెరుగుదలకు బంగాళ దుంపలు చాలా మేలు చేస్తాయి.

**బంగాళదుంప రసం ఎలా తయారు చేయాలి?**

ముందుగా 2 లేదా 3 బంగాళదుంపలను బాగా కడిగి చర్మాన్ని అలాగే ఉంచాలి. పొట్టు తీసిన బంగాళదుంపలను చిన్న ముక్కలుగా కట్ చేసి మిక్సీ జార్ లో వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. కావాలనుకుంటే, మీరు వాటిని గ్రైండ్ చేయడానికి బదులుగా తురిమిన బంగాళాదుంపలను కూడా ఉపయోగించ వచ్చు. ఇప్పుడు, తురిమిన బంగాళాదుంప లేదా తురిమిన బంగాళాదుంపను శుభ్రమైన గుడ్డలో వేసి ఒక మూట కట్టాలి. ఇప్పుడు బంగాళదుంపను గుడ్డలో పిండుకుని రసం తీయాలి. చుండ్రు నివారణకు బంగాళదుంప రసాన్ని కొద్దిగా నిమ్మరసంతో కలిపి వాడండి.

**జుట్టు రాలే సమస్య:** మీరు అధిక జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారా? అలా అయితే, బంగాళాదుంప రసాన్ని ఉపయోగించడం కొనసాగించండి. మంచి ఫలితాలు పొందండి. ఈ సారాన్ని ఉపయోగించడం ద్వారా, చుండ్రు తొలగించబడుతుంది మరియు చనిపోయిన జుట్టును కూడా ఆరోగ్యకరమైన జుట్టుతో భర్తీ చేయవచ్చు. బంగాళాదుంప రసం మంచి సహజమైన జుట్టు సంరక్షణ నియమావళికి సరైనది. మీరు దీన్ని క్రమం తప్పకుండా ఉపయోగిస్తే, మీరు సులభంగా బలమైన, మెరిసే మరియు ఆరోగ్యకరమైన జుట్టును పొందవచ్చు.

**చుండ్రు సమస్య:** చాలా బాధించే జుట్టు సమస్యల్లో చుండ్రు ఒకటి. బహిరంగంగా చాలా ఇబ్బంది కలిగించే విషయం. ఈ సమస్యను సరిగ్గా నిర్వహించకపోతే, ఈ సమస్య చాలా కాలం పాటు కొనసాగవచ్చు. కొన్నిసార్లు, యాంటీ-డాండ్రఫ్ షాంపూలు కూడా పని చేయడంలో విఫలమవుతాయి. అలాంటప్పుడు బంగాళదుంప రసాన్ని తలకు అప్లై చేస్తూ కొన్ని రోజుల పాటు ఉండాలి. ఇలా చేయడం వల్ల చుండ్రు సమస్య పోయి జుట్టుకు కావాల్సిన పోషకాలు అందుతాయి.

**రెసిపీ:** అరకప్పు బంగాళదుంప రసం తీసుకోండి. అలాగే, 1 నుండి 2 టీస్పూన్ల అలోవెరా జెల్ మరియు 2 టీస్పూన్ల నిమ్మరసం వేసి బాగా కలపాలి. సిద్ధం చేయడానికి, మిశ్రమాన్ని జుట్టు మరియు తలపై బాగా రుద్దండి. అరగంట నాననివ్వాలి. తర్వాత, తేలికపాటి షాంపూ ఉపయోగించి తలస్నానం చేయాలి.

## మందులు వాడినా కంట్రోల్ కాని డయాబెటిస్?



డయాబెటిస్ ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద దీర్ఘకాలిక వ్యాధి. డయాబెటిస్ బారిన పడ్డారంటే ఖచ్చితంగా శరీరంలోని వివిధ ఆర్గాన్స్ పై అది తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక డయాబెటిస్ బాధితులు ఇప్పుడు డయాబెటిస్ విషయంలో జాగ్రత్తగా ఉండి, మధుమేహాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. డయాబెటిస్ కంట్రోల్‌లో లేకపోతే ఇతర అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కేవలం మందులే డయాబెటిస్‌ను తగ్గించవు.

అయితే చాలామంది ఎన్ని మందులు వాడినా డయాబెటిస్ కంట్రోల్ కావడంలేదని, రక్తంలో షుగర్ లెవెల్స్ తగ్గడం లేదని బాధపడుతూ ఉంటారు. అటువంటివారు డయాబెటిస్ ను కంట్రోల్ చేసుకోవడానికి కొన్ని నియమాలు పాటిస్తే ఫలితం ఉంటుందని చెబుతున్నారు వైద్యులు. మందులు వేసుకోవడంతో పాటు ఆహార నియమాలు, వ్యాయామం అవసరమని చెబుతున్నారు.

డయాబెటిస్ కంట్రోల్ కానివారు ఖచ్చితమైన ఆహార నియమాలు పాటించాలి. కార్బోహైడ్రేట్లు తక్కువ తీసుకొని, ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. డయాబెటిస్ కంట్రోల్లో లేనివారు తెల్ల అన్నం తినకుండా ఉంటే మంచిదని చెబుతున్నారు. తెల్ల అన్నం బదులు, బ్రౌన్ రైస్ తింటే మంచిదని చెబుతున్నారు. అన్నంతో పాటు తినే కూరల విషయంలో కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని చెబుతున్నారు.

ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు. ఒక కప్పు బ్రౌన్ రైస్ కు రెండు కప్పుల కూర తింటే మంచిదని సలహా ఇస్తున్నారు. రాగి జావ, కొర్రలు, ఊదలు, అండ్రు కొర్రలు వంటి తృణ ధాన్యాలు వండుకుని తింటే మంచిదని చెబుతున్నారు. ఇక పండ్ల విషయానికి వస్తే బొప్పాయి పండు, జామ పండు వంటి పండ్లను తినడం మంచిదని సూచిస్తున్నారు.

ఇక రాత్రివేళ భోజనాన్ని 7 గంటల్లోపే పూర్తి చేయాలని, భోజనం చేసిన తర్వాత కాసేపు వాకింగ్ చేయాలని చెబుతున్నారు. ఈ జాగ్రత్తలు తీసుకుంటే డయాబెటిస్ ను ఆహార నియమాలతో కంట్రోల్లో పెట్టుకోవచ్చని సూచిస్తున్నారు. మంచి ఆహారం, వ్యాయామం, మెడిసిన్స్ మూడింటితో డయాబెటిస్ పెరగకుండా కాపాడుకోవాలని సలహా ఇస్తున్నారు.

## అంజీర్ పండ్లని నానబెట్టి తింటే ఈ సమస్యలు దూరం



డ్రైఫ్రూట్స్ తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయని అందరికీ తెలుసు. డ్రైఫ్రూట్స్ తినడం వల్ల కలిగే బెనిఫిట్స్‌తో వాటిని తీసుకుంటారు. ఫిగ్స్‌ని తీసుకోవడం వల్ల చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. ఈ పండ్లలో మనకి అవసమయ్యే ప్రత్యేక పోషకాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి.

**సంతానోత్పత్తి:** ఇక స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచడంలోనూ అంజీర్ హెల్ప్ చేస్తుంది. మెనోపాజ్ తర్వాత ఎదురయ్యే చాలా సమస్యల్ని దూరం చేయడంలో అంజీర్ పండ్లు హెల్ప్ చేస్తాయి. ఇందులో జింక్, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. అలాగే నానబెట్టిన అంజీర్ పండ్లని తినడం వల్ల హార్మోన్ల మార్పులకి చాలా మంచిది.

**జీర్ణ సమస్యల్ని దూరం చేసే ఫుడ్స్..**

**మలబద్ధకం:** మలబద్ధకం నుంచి రిలీఫ్ పొందడంలో ఫిగ్స్ హెల్ప్ చేస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన అంజీర్ పండ్లని తీసుకుని ఆ నీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం దూరమవుతుంది. ఫిగ్స్‌లోని ఫైబర్ మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. అంతే కాదు, వీటిని తీసుకోవడం వల్ల అజీర్ణం కూడా దూరమవుతుంది.

**షుగర్ కంట్రోల్:** అంజీర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. పొటాషియం బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్‌ని నియంత్రించడంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాదు, ఇందులోని ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్, ఫినాల్ గుండె ఆరోగ్యానికి మంచిది.

**చర్మానికి మంచిది:** అంజీర పండ్లని నానబెట్టి ఉదయాన్నే తిని, ఆ నీటిని తాగితే బాడీలోని టాక్సిన్స్ దూరమవుతాయి. ఇది చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. మన చర్మ సమస్యల్ని చాలా వరకూ దూరం చేస్తుంది. దీంతో మీ అందం పెరుగుతుంది.

**బరువు తగ్గడానికి:** చాలా మంది బరువు తగ్గడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. అలాంటి వారు ఈ పండ్లని తినడం మంచిది. ఫైబర్ పుష్కలంగా ఉండే అంజీర్ పండ్లని తినడం వల్ల బరువు తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. అయితే, సరైన మోతాదులో తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం కూడా ఉంది.

## వైట్ టీ వలన కలిగే అద్భుత ప్రయోజనాలు



మనలో చాలా మంది పాలు, పంచదార, టీపొడి తో చేసే సాధారణ టీ, బ్లాక్ టీ మరియు గ్రీన్ టీ ని తాగే ఉంటారు. కానీ ఎప్పుడైనా వైట్ టీని ప్రయత్నించారా? సాధారణంగా వైట్ టీ గురించి చాలా మందికి అవగాహనా లేదు, మాట్లాడరు కూడా. కానీ ఈ టీ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలిస్తే ఆశ్చర్యపోతారు. ముఖ్యంగా బరువు తగ్గాలి అనుకునే వారికి ఈ వైట్ టీ చాలా రకాలుగా ఉపయోగ పడుతుంది. అంతేకాకుండా, ముఖంపై కనపడే వృద్ధాప్యాన్ని కనపడకుండా దోహదపడుతుంది.

**వైట్ టీతో లభించే పోషకాలు :** వైట్ టీలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే వైట్ టీలో ఉండే యాంటీ మైక్రోబయల్ గుణాలు అనేక వ్యాధుల నుండి రక్షణ కలిగిస్తుంది. ఇందులో పాలీఫెనాల్స్, ఫైటోన్యూట్రియెంట్స్ మరియు అనేక రకాల కాటెచిన్స్ ఉంటాయి. అంతే కాకుండా వైట్ టీలో టానిన్లు, ఫ్లోరైడ్ మరియు ఫ్లేవనాయిడ్లు కూడా ఉన్నాయి.

**వైట్ టీ తాగడం వల్ల కలిగే లాభాలు :** వైట్ టీ తాగడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. అవేంటంటే, సాధారణంగా మనలో చాలా మంది శరీర బరువు తగ్గించుకోటానికి గ్రీన్ టీ ని తాగుతూ ఉంటారు. కానీ మీరు గనుక ఒకసారి వైట్ టీని, ట్రై చేయండి. ఈ టీ తాగితే అసలు ఆకలి వేయదు. ఆహారం తక్కువ తీసుకోవటం వలన శరీర బరువు తగ్గుతుంది. వైట్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించి ఆరోగ్యానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్ లేదా ఫారెన్ పార్టికల్స్‌ను నియంత్రిస్తుంది. వైట్ టీలో ఉండే యాంటీ ఏజింగ్ గుణాలు చర్మం పై ఉండే మచ్చలను, ముడతలను మరియు ఫైన్ లైన్స్‌ని తగ్గించడంలో సహాయపడతాయి. ముఖంపై చర్మం వేలాడుతూ వృద్ధాప్య చర్మం ఉన్నవారు ఈ వైట్ టీ తాగితే యవ్వనంగా కనిపిస్తారు. ఒకవేళ ఉదయం ఈ వైట్ టీ తాగితే రోజు అంతా తాజాగా ఎనర్జిటిక్‌గా ఉంటారు. వైట్ టీ తాగటం వలన రిఫ్రెష్ అవుతారు మరియు అలసట కూడా తగ్గుతుంది. వైట్ టీ తాగే అలవాటు ఉన్నవారు తీపి పదార్థాలు తినటానికి ఇష్టపడరు. ఫలితంగా స్వీట్స్ వలన కలిగే ఎలాంటి దుష్ప్రభావాలు కలగవు.

అజీర్ణం సమస్యలతో బాధపడేవారికి వైట్ టీ ఒక దివ్యౌషధం అనే చెప్పాలి. వైట్ టీ మలబద్ధకం మరియు గ్యాస్‌ను దూరం చేయడంలో సహాయపడుతుంది.

వైట్ టీలో పాలీఫెనాల్స్ జ్ఞాపకశక్తిని పెంచడంలో ఉపయోగపడతాయి.

వైట్ టీ తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా ఇన్ఫెక్షన్‌లను దూరం చేస్తుంది.

రక్తంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య కలవారు తప్పనిసరిగా ఈ వైట్ టీని తాగాలి.

వైట్ టీ తాగటం వలన చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గటం వలన హై బీపీ, మధుమేహం, గుండెపోటు సమస్యలు కలిగే ప్రమాదం తగ్గుతుంది.

**వైట్ టీ ని తయారుచేసే విధానం :**

ఒక గిన్నెలో ఒక కప్పు నీళ్ళు తీసుకుని వాటిని వేడిచెయ్యాలి. తరువాత స్టౌ కట్టేసి ఒక వైట్ టీ బ్యాగ్‌ను దానిలో వేసి 2-3 నిమిషాలు అలానే ఉంచాలి. తరువాత టీ బ్యాగ్‌ను తీసేసి దానిలో తేనె లేదా మీకు నచ్చిన తీపినిచ్చే పదార్థాన్ని జత చేసుకొని, ఇష్టపడితే నిమ్మ రసం చేర్చుకుని త్రాగవచ్చు.

## ఉదయాన్నే ఖాళీ కడుపుతో మందారాన్ని తింటే ?



మందార పువ్వు వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. ఈ మందార పుష్పాన్ని ఖాళీ కడుపుతో తినడం వల్ల కలిగే ప్రయోజనాలేమిటో తెలుసుకుందాము. ఉదయం ఖాళీ కడుపుతో మందారాన్ని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు. మందార పువ్వు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది శరీరంలోని బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.

కాలేయం ఆరోగ్యంగా ఉండేందుకు దీన్ని తీసుకుంటారు. మందారాన్ని ఖాళీ కడుపుతో తినడం, టీతో కలిపి తీసుకోవడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ బయటకు వస్తాయి. మందారను తినడం వల్ల రక్తహీనత తొలగిపోతుంది.

మందారాన్ని తినడం వల్ల ఇది యాంటీ ఏజింగ్‌గా పనిచేసి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది.

మందార పువ్వు అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుందని చెపుతారు. మందార పువ్వులు జలుబు నివారించడంలో చాలా ఉపయోగకరంగా పరిగణించబడతాయి.

# అనకాపల్లి ప్రజల రుణం తీర్చుకోలేను

**తల్లిదండ్రులు జన్మనిస్తే-రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది మీరు**
**పార్టీ కార్యకర్తల సమావేశంలో ఉద్వేగభరితమైన మంత్రి అమర్నాథ్**





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిలో బుధవారం నిర్వహించిన వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఉద్వేగ భరితమైన సన్నివేశాలు చోటుచేసుకున్నాయి. గుడివాడ అమర్నాథ్ కార్యకర్తల్లో, నాయకుల్లో స్పష్టంగా కనిపించింది. మంత్రి అమర్నాథ్ కూడా తన ప్రసంగంలో అనేక సున్నితమైన అంశాలను స్పృశిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. అనకాపల్లి ఇన్చార్జిగా మలసాల భరత్ కుమార్‌ను పార్టీ కేడర్‌కు పరిచయం చేయటంతో పాటు, ఇప్పటి వరకు తనను ఆదరించిన అనకాపల్లి ప్రజలకు కృతజ్ఞతలు చెప్పేందుకు స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాల్లో బుధవారం భారీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ "నా గుండె బరువు ఎక్కింది. నా కుటుంబ సభ్యులు ఇప్పటికే నన్ను ఓదార్చారు. కానీ అనకాపల్లి ప్రాంత ప్రజలు నాపై చూపిన అభిమానాన్ని, ఆప్యాయతను మర్చిపోలేక బాధను దిగమింగుకుంటున్నాను" అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాను పనిచేయాల్సి ఉంది అనీ, ఆయన ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలి అన్నారు. ఇప్పటివరకు నన్ను కడుపులో పెట్టుకుని చూసుకున్న మీ రుణం ఎప్పటికీ తీర్చుకో లేను. లక్ష్యసాధనలో నేను ఎక్కడ పని చేసినా, మీలో ఒకనిగా ఉంటానని హామీ ఇస్తున్నానంటూ మంత్రి అమర్నాథ్ భావోద్వేగానికి గురి అయ్యారు. కళ్ళ వెంట వస్తున్న నీటిని అదుపు చేసుకుంటూ తన ప్రసంగాన్ని కొనసాగించారు. నా తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే అనకాపల్లి ప్రజలు నాకు రాజకీయంగా పునర్జన్మనీ ఇచ్చారు అని అన్నారు. గుడివాడ కుటుంబం పేరు చిరస్థాయిగా గుర్తుండిపోయే విధంగా అనకాపల్లి ప్రజలు తనను ఆదరించారని అమర్నాథ్ అన్నారు. 2014 ఎన్నికల తర్వాత తన రాజకీయ భవిష్యత్తు ఏమవుతుందో కూడా తెలియదు దిక్కుతోచని పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి నాలో విశ్వాసాన్ని నింపి, లక్షలాదిమంది కార్యకర్తలను అండగా నిలిపి, ఆత్మస్థైర్యంతో ముందుకు నడిచేలా చేశారని మంత్రి అన్నారు. ఒక దశలో పార్టీ తీవ్ర కష్టాల్లో ఉండేదని, అటువంటి సమయంలో తనను ఉమ్మడి విశాఖ జిల్లాల్లో పార్టీని ముందుకు నడిపించే బాధ్యతను తనకు అప్పగించారని ఆయన తెలియజేశారు. 2014లో తాను ఓడిపోయినప్పుడు తన కుటుంబ సభ్యులు తనకు మనోధైర్యాన్ని కల్పించి రాజకీయాల్లోని కొనసాగమని సూచించారని అమర్నాథ్ చెప్పారు. కష్టపడితే ఫలితం లభిస్తుందని అనడానికి తానే ఒక ఉదాహరణ అని, పార్టీలో అంతంత మాత్రమే ఉన్న నాయకులను కూడగట్టుకుని ముందుకు సాగానని ఆయన తెలియజేశారు. అప్పట్లో కార్యకర్తలు తన వద్దకు రావడానికి భయపడే వారనీ కేవలం పదుల సంఖ్యలో ఉండే వీరి సంఖ్యని, లక్షల సంఖ్యకు చేర్చడానికి సమయం పట్టిందని దీనికి కూడా అనకాపల్లి ప్రజలు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నా కుటుంబ సభ్యుల కారణమని అమర్నాథ్ స్పష్టం చేశారు.

రెండో విడత జాబితాలో తన పేరు రాలేదంటూ కొన్ని పత్రికలు, చానళ్లు సంబరపడి వార్తలు ప్రకటించాయని వాటిని తాను ఏమాత్రం పట్టించుకోవటం లేదని, తనకు పదవి ఉన్నా లేకపోయినా పార్టీ కోసం శ్రమిస్తానని, పార్టీలో శాశ్వతంగా నిలిచేది కార్యకర్తలని, ఒక కార్యకర్తలా జండా పట్టుకుని పని చేయడానికి కూడా తన సిద్ధంగా ఉన్నానని అమర్నాథ్ చేశారు. పార్టీ అధికారంలో ఉంటే వాడుకుని, ప్రతిపక్షంలో ఉంటే ఆ పార్టీని వెళ్లిపోయే వారిని నమ్మద్దని అటువంటి వారు పార్టీలో ఉన్నా లేకపోయినా ఒకటేనని అమర్నాథ్ చెప్పారు.

తాను పార్టీ సమన్వయకర్తగా ఒక ఎమ్మెల్యేగా అత్యున్నత శాఖలతో కూడిన మంత్రి పదవిని చేపట్టినా, కొంతమందికి ఉపకారం చేయలేకపోయినా, ఎవరిని ఇబ్బంది పెట్టలేదని అమర్నాథ్ చెప్పారు. తాను ఎవరిని పార్టీలో చేర్చుకోవాలి అనుకున్న ముందుగా ఆయా గ్రామ పెద్దలతో సంప్రదించి నిర్ణయం తీసుకునే వాడినని అమర్నాథ్ చెప్పారు. ఎన్నికల్లో పార్టీకి మద్దతు ఇవ్వని వారిపై కూడా ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంత కార్యకర్తలు కానీ, నాయకులు కానీ తనకు ఉన్నత స్థానాన్ని ఇచ్చారే తప్ప ఏనాడూ ఇబ్బందులకు గురి చేయలేదని, తాను తన తల్లిదండ్రులకు ఏ విధంగా రుణపడి ఉంటానో ఈ ప్రాంత ప్రజలకు కూడా అదే విధంగా రుణపడి ఉంటానని అమర్నాథ్ తెలిపారు. తనను ఇంతగా ఆదరించిన ఈ ప్రాంత ప్రజలు తన కుటుంబాన్ని, ముఖ్యంగా తన కుమార్తెలను కూడా అంతే విధంగా ఆదరించాలని అమర్నాథ్ ఉద్వేగంగా అనకాపల్లి క్యాడర్‌కు విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లి పార్టీ సమన్వయకర్తగా వచ్చిన మలసాల భరత్ కుమార్ ను కూడా ఈ ప్రాంత ప్రజలు ఆదరించాలని మంత్రి అమర్నాథ్ కోరారు. పార్టీ అధికారంలో ఉంటేనే కార్యకర్తలకు నాయకులకు గౌరవం ఉంటుందని, దానిని విస్మరించకుండా పార్టీ శ్రేణులు జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. తాను ఇతర జిల్లాలకు చెందిన వాడిని కాదని, చిన్నప్పటి నుంచి ఇక్కడే పుట్టి పెరిగిన వాడనని.. మీ వాడినని అమర్నాథ్ అనడంతో కార్యకర్తలంతా కంటతడి పెట్టారు. జీరోగా ఉన్న మమ్మల్ని హీరోలుగా చేశారని పలువురు నాయకులు అమర్నాథ్ ముందు భావోద్వేగానికి గురయ్యారు.

ఈ కార్యక్రమానికి పార్టీకి చెందిన పలువురు నాయకులు, పెద్దఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు.

## హార్ట్ స్పెషలిస్ట్ చెప్పిన ఆరోగ్య సూత్రాలు

1 ఉదయం మేల్కొన్న తర్వాత రెండు (2) గ్లాసుల నీళ్ళు త్రాగడం- అంతర్గత అవయవాలను సక్రియం చేయడానికి సహాయపడుతుంది.

2. భోజనానికి 30 నిమిషాల ముందు ఒక (1) గ్లాసు నీళ్ళు త్రాగడం- జీర్ణక్రియకు సహాయపడుతుంది.

3. స్నానం చేయడానికి ముందు ఒక (1) గ్లాసు నీళ్ళు త్రాగడం- రక్తపోటు తగ్గించడానికి సహాయపడుతుంది.

4. రాత్రి పడుకునే ముందు ఒక (1) గ్లాసు నీళ్ళు త్రాగడం- స్ట్రోక్ లేదా గుండెపోటును నివారించవచ్చు

5. అదనంగా, రాత్రి మధ్యలో నీరు త్రాగడం- రాత్రి పూట కాలి తిమ్మిర్లను నివారించడానికి సహాయపడుతుంది.

6. కాలు కండరాలు సంకోచించడం (కొంకర్లు), హార్స్ (Charley Horse) లేక దూడ తిమ్మిరి అనే రోగం మన శరీరంలో నీటి శాతం తక్కువయినపుడు వస్తుంది. రోజంతా సరిగా నీళ్ళు తాగడం వల్ల ఈ రోగం రాదు.

ఒక కార్డియాలజిస్ట్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ ఒక 10 మందికి ఈ విషయాన్ని వివరించగలిగితే, కనీసం ఆ పది మందిలో 1 ప్రాణాన్ని కాపాడుకోగలుగుతాం." 'నేను నాపనిచేసేసాను. ఇప్పుడిక మీరు పదిమందికి సహాయపడండి' అన్నారు.

హెల్త్ కాల్మెష్టు: 9347052341

## హనుమాన్ చాలీసా ' లో "అష్టసిద్ధి నవనిధికే దాతా" అనే నామం ఉన్నది. అష్టసిద్ధులు,నవనిధులు అంటే ఏమిటి?

అష్టసిద్ధులు...

1.అణిమా, 2.మహిమ, 3.లఘిమ, 4.ప్రాప్తి, 5.ప్రాకామ్యము, 6.ఈశత్వం, 7.వశిత్వం, 8.సర్వ కామసిద్ధి (కామావసాయిత్వము)

1) అణిమ: శరీరమును అతి చిన్నదిగా చేయుట
2) మహిమ: శరీరమును అతి పెద్దదిగా చేయుట
3) గరిమ: శరీరము బరువు విపరీతముగా పెంచుట
4) లఘిమ: శరీరమును అతి తేలికగా చేయుట
5) ప్రాప్తి: కావలసిన వస్తువులు పొందుట
6) ప్రాకామ్యం: కావలసిన భోగము అనుభవించుట
7) ఈశత్వం : ఎవరిపైనైనా, దేనిపైనైనా అధికారము పొందుట
8) వశిత్వం: అన్ని భూతములను లోబరచుకొనుట

నవనిధులు...

1. పద్మం, 2. మహాపద్మం, 3. శంఖం, 4. మకరం, 5. కచ్ఛపం, 6. ముకుందం, 7. నీలం, 8. కుందం, 9. వరం

(ఇవి ఐశ్వర్య ప్రతీకలైన నిధులు. ఇవి కుబేరుని వద్ద మహాలక్ష్మి దయవలన కలిగి ఉన్నాయి. ఈ నిధి దేవతల వలన భూ, జల, లోహ భోగాది సంపదలు లభిస్తాయి)

ఆంజనేయ స్వామి లంఖిణిని జయించు సమయాన తాను స్వయంగా అణువులా మారి లంఖిణి నోటిలోకి వెళ్ళి తిరిగి బయటకు వచ్చి కొండంత శరీరాన్ని పెంచి లంఖిణిని అంతం చేయడం మనకు తెలిసిన విషయమే.

ఆంజనేయ స్వామికి ఇన్ని శక్తులున్నా తన శక్తిని తాను గ్రహించలేని శాప కారణంగా అవసరమైన చోటనే తన శక్తిని ఉపయోగిస్తారు. అలా సంజీవని పర్వతాన్ని తెచ్చేందుకు లంక నుండి హిమాలయాల వరకు లంఘించారు.

'శక్తులను కలిగి ఉండడం గొప్ప కాదు. కానీ వాటిని మంచి కార్యాలకు వినియోగించడం, గొప్ప వాటి విలువ తెలుసుకుని వాటిని గౌరవించడం ఇంకా గొప్ప' అందుకే హనుమంతుడు గొప్ప నమ్మకస్తుడు, భక్తుడు, దైవం అయ్యారు.

# ఉద్యమాలపై పోలీసుల నిర్బంధం ఆపాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో జరుగుతున్న కార్మిక, ప్రజా ఉద్యమాలపై పోలీసుల నిర్బంధం ఆపాలని అంగన్‌వాడీ, మున్సిపల్, సమగ్ర శిక్షాభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి. కుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. ఈ రోజు జగదాంబ సిఐటియు ఆఫీస్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్‌వాడీలు గత 24 రోజుల నుండి, మున్సిపల్ కార్మికులు 10రోజుల నుండి, సమగ్రశిక్షాభియాన్ ఉద్యోగస్తులు 15 రోజుల నుండి నిరవధిక సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వం వీరి న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించకుండా వీరిపై నిర్భంధం ప్రయోగించడం అన్యాయమన్నారు.

నిన్న జరిగిన అంగన్‌వాడీ ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో పోలీసుల అత్యుత్సాహం చూపించి మహిళలపై ఇష్టం వచ్చినట్లు దాడులు చేసారన్నారు. మహిళల మీద మగ పోలీసులు విచక్షణ రహితంగా వ్యహరించారన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.దేవి సలహాదారు బృందవతికి బలమైన గాయాలు అయ్యాయన్నారు. ప్రభుత్వం వీరి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించకుండా "సమ్మెను విరమించి, విధులలో చేరకపోతే ఉద్యోగాల నుండి తొలగిస్తామని" బెదిరిస్తూ నోటీసులు ఇవ్వడం మానుకోవాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వీరి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కారం చేయాలన్నారు. లేనిచో రాష్ట్రంలో కార్మిక వర్గం యావత్తు వీరికి సంఘీ భావంగా ప్రత్యక్షంగా పోరాటాలకు దిగుతామన్నారు. ప్రభుత్వం నిర్భంధాలతో ఉద్యమాన్ని అణిచి వేయాలనుకోవడం అవివేకమన్నారు.

అంగన్‌వాడీ వర్కర్ & హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వై.తులసి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కనీసవేతనం రూ. 26,000/-లు, గ్రాడ్యూటీ ఇవ్వాలని కోరితే ఈ రకంగా పోలీసులతొ దాడులు చేయించడం సరికాదన్నారు. అంగన్‌వాడీలు దశల వారీగా కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామన్నారు. జనవరి 5వ తేదీన విజయవాడలో నిరాహారదీక్షలు ప్రారంభమౌతున్నాయని అన్ని జిల్లాలో జనవరి 6 నుండి రిలే నిరాహార దీక్షలు (24గంటలు) చేపడుతున్నామన్నారు. జనవరి 10లోపు ప్రభుత్వం తమ డిమాండ్‌లు పరిష్కరించకపోతే నిరవధిక నిరాహారదీక్షలు మరియు అవసరమైతే ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అంగన్‌వాడీలు చేస్తున్నా పోరాటానికి ప్రజల నుండి, లబ్ధిదారుల నుండి, ఇతర కార్మిక,

ఉద్యోగ, విద్యార్థి, యువజన, మహిళా, ప్రజాసంఘాలు నుండి విస్తృత మద్దతు లభిస్తుందన్నారు. వీరందరీ సహాకారంతో ప్రభుత్వం దిగివచ్చి మా న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.

ఈ ప్రెస్‌మీట్‌లో సిఐటియు జిల్లా కార్యదర్శులు జి.అప్పలరాజు, ఎం.సుబ్బా రావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ నాయకురాలు పి.మణి, అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జయహో బీసీ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సెక్రటరి ధూళి రంగనాయకులు, రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రటరీ భీమరశెట్టి శ్రీనివాస్, సబ్బి శ్రీనివాస్, ఎర్ర రాము, యాండ్రా అప్పలనాయుడు, తదితరులు.

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)

# అనకాపల్లిలో టిడ్కో ఇళ్ళ అందజేత



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మాజీ టీటీడీ ఛైర్మన్ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి, స్థానిక శాసన సభ్యులు గుడివాడ అమర్నాథ్, మునిసిపల్ శాఖా మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్, ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అనకాపల్లిలోని 2744 మంది టిడ్కో లబ్ధిదారులలో 2096 మందికి కేవలం ఒక్క రూపాయికే సొంత ఇంటి కల ఒక పండుగ వాతావరణంలో జరగబోతోంది. అనకాపల్లిలో మునిసిపల్ శాఖా మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్, శాసన సభ్యులు గుడివాడ అమర్నాథ్, ప్రత్యేక అతిధి మాజీ టీటీడీ ఛైర్మన్, ఉమ్మడి ఉత్తరాంధ్రా జిల్లాల సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వర్యులు పీడిక రాజన్న దొర, ఇతర స్థానిక ముఖ్య ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అనకాపల్లి జిల్లాలో 2744 గృహ ప్రవేశాలు ప్రారంభోత్సవం ఏర్పాట్ల పరిశీలనపై టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ముందస్తు పర్యటనలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలనే దిశగా ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగముగా 2744 గృహాలను లబ్ధిదారులకు అందించి గృహ ప్రవేశాలు జరపాలనే దిశగా అనకాపల్లి జిల్లా, సత్యనారయణపురం లో ఏ.పి.టిడ్కో గృహ సముదాయాలలో నేటి ప్రారంభోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపల్ అధికారులు, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారినీ సమన్వయ పరుస్తూ జరుగుతున్నటువంటి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండింగ్ డి.ఎన్.మూర్తి, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ డి.సుధాకర్, సహచర సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, సి.ఎల్.టి.సి కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత పథకాల పేరుతో ఆటో కార్మికుల కడుపు కొట్టొద్దు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో స్వార్థ రాజకీయాల కోసం ఉచితాల పేరుతో పథకాలు పెట్టి కార్మికుల కడుపులు కొట్ట వద్దు అని ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ కోరారు.

గురువారం అనకాపల్లి పట్టణంలో రింగ్ రోడ్ వద్ద శ్రీ మరిడిమంబా యూనియన్, ఆర్.టి సి కాంప్లెక్స్ వద్ద శ్రీ దుర్గ భవాని ఆటో కార్మికులతో సమావేశంలో ముఖ్య అతిధిగా లక్ష్మణ పాల్గొన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో చదువుకున్న యువతకు ఉపాధి లేక ప్రత్యక్షంగా పరోక్షంగా 10 లక్షల పైబడి ఆటో రంగం మీద ఆధారపడి జీవిస్తున్న కార్మికుల కుటుంబాలను ఉచిత పథకాల పేరుతో ఆటో రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ఆటో కార్మికుల కుటుంబాలను వీధిపాలు చేసే ఆలోచనలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే ఒక్క పక్క నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని మరో పక్క ఆటో స్పేర్ పార్ట్స్ ధరలు, ఇన్సూరెన్స్ ధరలు పెంచి ఆటో కార్మికుల జీవనంపై దెబ్బ పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మన పక్క కర్ణాటక, తెలంగాణ రాష్ట్రంలో ఉచిత పథకాలు వల్ల ఆటో కార్మికులు ఇప్పటికే ఇబ్బందులతో రోడ్లు పడుతున్నారని అలాంటి పరిస్థితి మన రాష్ట్రంలో రాకుండా ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు. సంఘంజిల్లా అధ్యక్షులు కోరిబిల్లి. జగదీష్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు పి.యఫ్, ఇ ఎస్.ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం ఆటో సంఘం గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కట్ట మాణిక్యం, సిమ్మ, శ్రీను, పి.వెంకట రమణ, గైపూరి గోవిందరాజు, కందేపల్లి జగన్, ఎస్. అప్పారావు, పిల్లల రాజు, రోహమాన్, బంగారి రాజు, నాని పాల్గొన్నారు.

# నిత్య సేవకులు డా॥ వెంపాడ శ్రీనివాసరెడ్డికి సన్మాన కార్యక్రమం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** సావిత్రి బాయి పూలే 193వ జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్, ఛారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన వేడుకులలో భాగంగ తగరపువలస నిత్య సేవకులు డా॥వెంపాడ శ్రీనివాసరెడ్డి చేసిన సేవలకు గాను సావిత్రి బాయి పూలే విశిష్ఠ సేవా పురస్కారం అవార్డును ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా.ఎస్.కరుణరాజు (IAS, CVO స్టీల్ ప్లాంట్, విశాఖపట్టణం)

డా॥ పి.వి.సుధాకర్ (DEAN NRI MEDICAL COLLEGE, సంగివలస) చేతులు మీదుగా సన్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో SPECT అధ్యక్షులు డా॥ గూడూరు సీతామహలక్ష్మి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అమర్‌ను దుయ్యబట్టిన జనసైనికులు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గొర్రె కసాయిని నమ్ముతుంది. గుడివాడ అమర్నాథ్ కసాయిని మించిన జగన్‌ని నమ్మాడు. నేను విన్నాను, నేను ఉన్నాను అన్నాడు. ప్రజల గోడు వినిపించుకోవడం మానేశాడు. ప్రజలకు నేను ఉన్నాను అనే భరోసా ఇవ్వలేకపోయాడు. మాట తప్పను మడమ తిప్పను అన్నాడు. అంగన్వాడీలకు ఇచ్చిన మాటతప్పేడు. మధ్యపాన నిషేదంలో మాట తప్పాడు. నవరత్నాలు అని నవ మోసాలు చేసాడు. స్టీల్‌ప్లాంట్ విషయంలో ప్రత్యేక హెూదా విషయంలో, సి.పి.ఎస్. రద్దు విషయంలో మడమ తిప్పాడు.

చివరికి నమ్మకంగా ఉండి నోటికి ఏమొస్తే అది వాగిన గుడివాడ అమర్నాథ్ లాంటి నాయకులను కూడా సీటు తప్పించాడు. వైసిపి పార్టీలో యువనేతల పాలిట జగన్ కట్టప్పా ? అని ఎస్సి, ఎస్టీ, బిసిలు అంటారు. మార్పు చేసిన అసెంబ్లీ స్థానాలు అన్ని బిసి, ఎస్సి, ఎస్టీలనే మార్చారు. లారీ నడవాలంటే కప్పం కట్టాలి. ఫార్మా కంపెనీలతో బొగ్గు వ్యాపారం చేసిన అమర్నాథ్ లాంటి వారికి జగన్ తగిన శాస్తి చేశారు. 2019లో నాబొమ్మతో ఓటుకు వెళ్ళండి అన్నాడు. ఇప్పుడు 2024 మీ బొమ్మలతో ప్రజల దగ్గరకు వెళ్లి ఓటు అడగండి అంటున్నాడు. గడప గడపకు కార్యక్రమంలో విసిరిన విసురులు, చీపురులు ఏమైనా మిగిలితే ఇప్పుడు మీమల్ని తీసుకోమంటున్నాడు జగన్ మావయ్య.

వైసిపి మునిగిపోయే నావ. ఉగాదికి ఆ పార్టీలో ఒక్కరే మిగిలుతారు. అది వైఎస్ జగన్ ఒకరే. తల్లి, చెల్లి ఇప్పటికే ఇంకో పార్టీలోకి వెళ్తున్నారు. 'గుడివాడ అమర్నాథ్ - అనకాపల్లిలో కన్నీరు పెట్టుకున్నావు. దానికి కారణం నీ జగన్. ఇంత నమ్మి రోజా పవన్ కళ్యాణ్‌ని తిట్టడమే నీ పనిగాపెట్టుకున్నావు. ఏం జరిగింది? అదే పని నీ శాఖ మీద దృష్టి పెట్టి ఉంటే బాగుండేది. పవన్ కళ్యాణ్‌ని తిట్టే శాఖకి మంత్రిగా పనిచేశావు. ఏదో కిరీటం ఇస్తాడు అని అనుకున్న నీకు జగన్ మంచి బహుమతి ఇచ్చాడు' అన్నారు.

కనీసం ఒక్క కొత్త ప్రాజెక్ట్, కొత్త ఫ్యాక్టరీ వచ్చిందా? ఒక్క కొత్త ఐటీ కంపెనీ వచ్చిందా? కనీసం నువ్వు వచ్చాకా 10 మందికి ఉద్యోగాలు వేయించావా? నిన్ను గెలిపించిన అనకాపల్లి యువతకు కూడా నువ్వేమి చెయ్యలేదు. పైగా నీ హయాంలో 34 కి పైగా ప్రమాదాలు జరిగాయి పరిశ్రమల శాఖ మంత్రిగా ఏం చేసావు? కోడి గుడ్డు మంత్రి అని పేరు తెచ్చుకున్నావు. నిరుద్యోగంలో 22.4% తో దేశంలో ఏపీని నెంబర్ వన్‌గా చేసావు. సిగ్గు చేటు అమర్. కనీసం ఒక్క మంత్రి ఫొటో ఐనా పథకం మీద ఉందా? రాష్ట్రంలో మంత్రులు ఎవరో ప్రజలకు తెలుసా?

జగన్‌ను అన్న అని పిలిచిన గుడివాడ అమర్ లాంటి, జక్కపూడి రాజా లాంటి తమ్ముడికి వెన్నుపోటు పొడిచాడు. జనాలను బిడ్డ అని పిలుస్తూ కన్న తల్లిని తన్ని తరిమేశాడు. అక్క చెల్లెమ్మ అని పిలుస్తూ సొంత చెల్లిని నెట్టేశాడు. నైతికత, విలువల గురించి జగన్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు చెప్పినట్టు ఉంది. అమర్నాథ్ యొక్క వైఫల్యాలు మరియు అక్రమాలు అమర్ విస్సన్నపేట కేంద్రంగా 609 ఎకరాల అక్రమ లేఔట్ నిర్మాణం ద్వారా వేలకోట్లు కుంభకోణానికి తెరలేపారు.

RECS వేదికగా తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత సుమారు 200 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. 35 మంది అమాయకులకు ఉద్యోగాలు ఇప్పిస్తాను అని చెప్పి ఒక్కొకరి నుండి 15 లక్షల రూపాయలు వసూలు చేసారు. అనకాపల్లిలో క్వారీల నుండి క్రషర్ల వరకు నెలవారీ వసూళ్ళు లక్షల్లో చేసి దోచేశారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ తిరిగి ఆధునీకరణ చేస్తాం అని చెప్పి అదే షుగర్ ఫ్యాక్టరీ అమ్మకానికి G.O తీసుకొచ్చిన ఘనత అమర్‌ది. అనకాపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా భూ కబ్జాలకు పాల్పడ్డారు. అనకాపల్లి బెల్లం మార్కెట్ నిర్వీర్యానికి పూనుకున్నారు అమర్. ల్యాండ్ పూలింగ్ పేరుతో వందల ఎకరాల్లో అవినీతికి పాల్పడ్డారు. దొంగ పట్టాల ద్వారా తన బినామీ వ్యక్తుల పేర్లు నమోదు చేయించి కోట్ల రూపాయల్లో లబ్ధి పొందారు గుడివాడ అమర్నాథ్. ఏపీఐఐసి భూములు కేటాయింపుల్లో కూడా అవినీతికి పాల్పడ్డారు మంత్రి అమర్. జగనన్న లేఔట్‌లో సెకండ్ ఫేసులో ఏర్పాటు చేసినటువంటి ప్లాట్‌లో ఎల్పీసీల పేరుతో కోట్ల రూపాయల అవినీతికి రెండు మండలాల్లో పాల్పడ్డారు మంత్రి అమర్ అని దుయ్యబట్టారు జనసేన నాయకులు.

## ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న అమృత రథ శోభాయాత్ర



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** జగద్గురు రాంభద్రాచార్యులు నేతృత్వంలో శ్రీ హనుమాన్ సేనా ట్రస్టు సంకల్పంతో అమృత రథయాత్ర ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గురువారం ఉదయం శ్రీ రామనారాయణం ఆధ్వర్యంలో, రామనారాయణం నుండి అమృత రథ శోభా యాత్ర వేద పాఠశాల విద్యార్థుల వేదమంత్రాల నడుమ ప్రారంభమైంది. శోభాయాత్రగా 'వై' జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, ఎస్సీఎస్ మల్టీప్లెక్స్, శ్రీ వెంకటేశ్వర టెంపుల్, టీటీడీ కళ్యాణ మండపం, కోట జంక్షన్, దాసన్న పేట రైతు బజార్, మీదుగా సాగింది. ఈ శోభాయాత్రలో ఎన్.సి.ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు పాల్గొన్నారు.

## కేపీ అగ్రహారంలో అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** అయోధ్యలో శ్రీరాముని పూజకు వినియోగించిన అక్షింతలను కేపీ అగ్రహారం గ్రామంలో సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో జరిగే వేడుక సందర్భంగా వీటిని పూజలు జరిపి తలపై వేసుకోవాలని సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ దేవర ముసలి నాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

## వైభవంగా సాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం ఉదయం గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులకు నూతన వస్త్ర అలంకరణలు చేశారు. కొండపై గల మూలవిరాట్‌కు కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి మరియు ఉపాలయాలలోనూ ఆలయ అర్చక బృందం నిత్య కార్యక్రమములు యధావిధిగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనము పైన గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను పల్లకిలోనూ అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవరాటి సన్నిధిలో తిరుప్పావై వ్రత దీక్షలో భాగంగా ముప్పత్తు మూవర్ అమరర్కు మున్ శెన్రు 20వ పాశురముతో ప్రత్యేకంగా నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి ప్రసాద్ వినియోగము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకోవాలి : ఎస్ఎస్ఎఫ్




**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకోవాలని "సమరసతా సేవా ఫౌండేషన్" యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. కొత్తపేట దుర్గమ్మ ఆలయంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీలు ఆటల పోటీలు, బొమ్మల కొలువు, నిర్వహించుకోవాలన్నారు. అయోధ్య శ్రీరాముని స్పర్శత అక్షింతలు పంపిణీలో అందరినీ భాగస్వాములను చెయ్యాలని, ఏ ఒక్కరూ నాకు అందలేదు అనే పరిస్థితి రాకూడదని అక్షింతల పవిత్రత అందరికీ తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు చింతకాయల గగన్ కుమార్, సూరాడ నూకరాజు, వరహా గోవిందరెడ్డి, శ్రీను, జెల్లీ ఆదిరెడ్డి, మాతృమూర్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిస్థితుల తనిఖీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల పరిస్థితిని తనిఖీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఇప్పటివరకు అందిన మార్పులూ చేర్పులు, తొలగింపులు దాదాపు పూర్తి కావచ్చాయని చెప్పారు. ఇక నుండి జిల్లాలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను తనిఖీ చేయడం జరుగుతుందని, విద్యుత్తు, మరమ్మత్తులు, నీరు, వికలాంగులకు ర్యాంపు, మొదలైనవి పరిశీలించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నేటి నుండి వల్నరలబుల్ పోలింగ్ కేంద్రాల ప్రాంతాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు ఎన్నికల నిర్వహణ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరమైనచోట్ల అదనపు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం గురించి కూడా పరిశీలన చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బి. శ్రీనివాసరావు (టిడిపి), ఎస్.వి.వి. రామచంద్రరావు (బీఎస్పీ), తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ముందుగానే వచ్చిన సంక్రాంతి పండగ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పెంచిన వైయస్సార్ పింఛన్ కానుకతో పింఛనుదారుల మోముల్లో సంతోష కాంతి వెలుగులు కనిపిస్తున్నాయి అన్నారు అలజంగి జోగారావు. రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెంచిన రూ. 3000 /- వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం బలిజిపేట మండల కేంద్రంలో అట్టహాసంగా ప్రారంభమయ్యింది. ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావుకి అపూర్వ స్వాగతం పలికారు వేలాదిమంది ప్రజానీకం. మనందరికీ మంచి చేసిన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావుకి తామంతా జీవితాంతం రుణపడి ఉంటామని, మునుముందు మరింత ఉన్నత స్థానంలో ఎమ్మెల్యేగా చూస్తామని ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ హర్షధ్వానాలు పలికారు వేలాదిమంది ప్రజానీకం.

## బ్రేక్స్ ఇండియా 'రెవియా' బ్రాండ్లో గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీదారు, సరఫరాదారుగా పేరుపొందిన బ్రేక్స్ ఇండియా సరికొత్త బ్రాండ్ 'రెవియా' క్రింద గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల చేసినట్లు బ్రేక్స్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుజిత్ నాయక్ తెలిపారు. మూడు బిలియన్ల డాలర్ల టీఎస్ఎఫ్ సమూహంలో బ్రేక్స్ ఇండియా భాగమన్నారు. భద్రత, నాణ్యత కోసం ప్రపంచ ఆటోమోటివ్ ల్యాండ్‌స్కేప్‌లో ఇప్పుడు లూబ్రికెంట్స్ స్పేస్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దాని విస్తారమైన పంపిణీ నెట్‌వర్క్‌ను పెట్టుబడిగా పెడుతోందన్నారు. బ్రేక్స్ ఇండియా ఈ ఏడాది ఏప్రిల్‌లో రెవియా బ్రాండ్ పేరుతో ఇంజిన్ ఆయిల్ ఉత్పత్తి సమూహంతో లూబ్రికెంట్ల రంగంలోకి ప్రవేశించిందని తెలిపారు.

బ్రేక్స్ ఇండియాలో నాణ్యత, భద్రతపై దృష్టి పెడుతున్నామని తెలిపారు. ఇది మా సరికొత్త బ్రాండ్ రెవియాకు కూడా మా బ్రాండ్ వాగ్దానం చేస్తుందన్నారు. ఇది మా కస్టమర్‌లకు ఎంతగానో స్ఫూర్తినిస్తుందన్నారు. మా బ్రాండ్‌ను పెంచుకోవడంలో భాగంగా ఇప్పుడు గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్‌ను పరిచయం చేస్తున్నామని తెలిపారు. ప్యాసింజర్ కార్లు, వాణిజ్య వాహనాల కస్టమర్లకు అందుబాటులో ఉంటుందన్నారు. మొదటి దశలో రెండు గ్రేడ్‌లు 80డబ్ల్యు90, 85డబ్ల్యు140 ప్రవేశపెడతున్నామని పేర్కొన్నారు. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోవడానికి, గరిష్ట రక్షణను అందించడానికి రూపొందించబడ్డాయన్నారు. 85డబ్ల్యు140 సరికొత్త ఏపీఐ జీఎల్ 5 స్పెసిఫికేషన్‌లకు అనుగుణంగా రూపొందించబడిందని తెలిపారు.

## అన్న సమారాధనకు పదివేల రూపాయల విరాళం అందజేసిన సతీష్ బాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గం కశింకోట మండలం ప్రధాన రహదారికి సమీపంలో ఉన్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో నిత్య అన్న సమారాధన కార్యక్రమానికి 10వేల రూపాయలను ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) తనయుడు ముత్యాల సతీష్‌బాబు చేతుల మీదుగా పట్టణంలోని నర్సింగరావు పేటలోని ప్రధాన కార్యాలయం నందు కమిటీ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు, సంజూ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ కుటుంబాల గురించి మాట్లాడడం విడ్డూరం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్‌ని మూడు ముక్కలాట లాగా నాలుగున్నర సంవత్సరాలుగా పాట పాడినందుకు అదే మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలుగా విడిపోతుందని ఒకటి కాంగ్రెస్ మరో కొంతమంది టిడిపి జనసేన పార్టీల్లో చేరిపోతున్నారని, ఇంకొకటి వైసిపిగా మిగిలిపోతుందని, 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా నేనే ఉంటానని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డికి ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ ఉద్దేశాలు చెప్పవలసిన సమావేశాల్లో రాజకీయాలు మాట్లాడడం ప్రతిపక్ష పార్టీలపై ఏడవడం, విద్యార్థులకు మూడు పెళ్లిళ్ల గురించి హితబోధ చేయడం, కుటుంబాలు చీలిక గురించి మాట్లాడడం, వైసిపి శాసనసభ సాక్షిగా కుటుంబ వ్యక్తుల గురించి నీచంగా మాట్లాడే స్థితికి తీసుకువచ్చిన జగన్‌కి ఇప్పుడు తన కుటుంబమే చీలిపోతున్న విషయం జ్ఞాపకం రావడంతో విమర్శలు చేయడం మొదలు పెట్టారని వెంకటరావు ఎద్దేవా చేశారు. 2014 నుండి జగన్ రెడ్డి కులాలలో చిచ్చు పెట్టడం, రాష్ట్రాన్ని రావణ కాష్టం చేయడం, తూర్పుగోదావరి జిల్లాలో అనేక కుటుంబాలను విడగొట్టి ద్వేషాలు పెంచి పోషించి, ముఖ్యమంత్రి పీఠం ఎక్కగానే తన ఇంట్లోనే తానే చిచ్చు పెట్టుకొని అమ్మనీ, చెల్లిని వెళ్ళగొట్టి, ఇతరులపై బురదజల్లే నైజం జగన్ రెడ్డికే ఉందని, ఇప్పుడు కుటుంబాల గురించి మాట్లాడటం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని వెంకటరావు అన్నారు. అదే మాదిరిగా అనకాపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ వైసీపీలో కుడితిలో పడ్డ ఎలక లాగా కొట్టుమిట్టాడుతున్నారని, చేసిన పని తీరు అధ్వాన్నంగా ఉండటం వల్ల గ్రాఫ్ పడిపోయి, వచ్చే ఎన్నికల్లో సీటు లేదని తెలిసి జగన్ రెడ్డి లాగే ఏడవడం మొదలు పెట్టారని, తానేదో అనకాపల్లి నియోజవర్గం అభివృద్ధి చేసినట్లు ప్రజలతో విడదీయరాని అనుబంధం ఉండినట్లు చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందని, అమర్నాథ్ అభివృద్ధిలో శాశ్వతంగా గుర్తుపెట్టుకునే ఒక కార్యక్రమం గాని, హామీలు ఇచ్చిన ఏ ఒక్కటి నెరవేర్చలేదని, తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ ఆధునీకరణ చేస్తామని చెప్పి అమ్మకానికి పెట్టారని, రైతాంగానికి సాగునీరు అందించే గ్రోయిన్ మరమ్మతులు చేయించి రైతులకు పంటలు పండించే సౌకర్యం కల్పిస్తామని చెప్పి నట్టేట ముంచినందుకా గుర్తు పెట్టుకోవాలా, డిగ్రీ కళాశాల తెచ్చినందుకు గుర్తు పెట్టుకోవాలా, 38 కోట్లు తీసుకువచ్చి 300 పడకల ఆసుపత్రిగా, ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రి అభివృద్ధి చేసినందుకు గుర్తు పెట్టుకోవాలా, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిడ్కో గృహాలు విశాఖ వాసులకు ఇచ్చినందుకు అనకాపల్లి వాసులతో విడదీయరాని అనుబంధం ఉందని గుర్తుపెట్టుకోవాలా ప్రజలు ఎంతో నమ్మకంతో విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించిన ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేదని వైసిపితో పాటు ప్రజలు విశ్వాసం కోల్పోవడం వల్లే అమర్నాథ్ దీన పరిస్థితి కనపడుతుందని వెంకటరావు వ్యాఖ్యానించారు. విలేకరుల సమావేశంలో బీసీ నాయకులు దూలం ప్రసాద్, టిఎన్టియుసి నాయకులు సాలాపు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక సమస్యలపై అవగాహన సదస్సు




**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా మానసిక ఆరోగ్య సంస్థ ఎన్ఎస్ఎస్ మూడు విభాగాల ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక ఆరోగ్య సైకాలజిస్ట్ జి.సాయి లక్ష్మి, సైకాలజికల్ అండ్ సోషల్ వర్కర్ ఎ.మధులత, ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.కిరణ్ కుమార్, సమన్వయ కర్త సత్యనారాయణ, తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మానసిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల కోసం దరఖాస్తులను అహ్వానిస్తున్న సింబియాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్శిటీ)

భారతదేశం, (విశాఖ సమాచారమ్): దేశంలో అత్యుత్తమ మరియు నాణ్యమైన విద్యను అందిస్తున్న సంస్థ సింబియాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్శిటీ). వివిధ రకాల కోర్సుల ద్వారా విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న సింబియాసిస్... ఇప్పుడు తన కింద ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లలో వివిధ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాన్ని సులభతరం చేస్తూ, ప్రవేశ పరీక్షల దరఖాస్తు తేదీలను ప్రకటించింది. ఈ పరీక్షలలో SET - జనరల్ (సింబియాసిస్ ఎంట్రన్స్ టెస్ట్), SET - లా, సింబియాసిస్‌లా అడ్మిషన్ టెస్ట్ (SLAT), మరియు సింబియాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (SITEEE) ఉన్నాయి. ఇవి భారతదేశంలోని 76 నగరాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (CBT) విధానంలో నిర్వహించబడతాయి. ఔత్సాహిక అభ్యర్థులు ప్రతి పరీక్షకు సంబంధించిన వివరణాత్మక సమాచారంతో పాటు దిగువన అందించబడిన అధికారిక రిజిస్ట్రేషన్ లింక్‌లను యాక్సెస్ చేయడం ద్వారా సంబంధిత పరీక్షలకు నమోదు చేసుకోవచ్చు.

SET -- జనరల్ (సింబియాసిస్ ఎంట్రన్స్ టెస్ట్): సింబియాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్శిటీ) SET 2024 కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను డిసెంబర్ 13,2023న ప్రారంభించింది. అప్లికేషన్ విండో దాదాపు నాలుగు నెలల పాటు ఓపెన్ లో ఉంటుంది. ఔత్సాహిక అభ్యర్థులు ఏప్రిల్ 12, 2024 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. SET పరీక్ష మే 5, 2024 (ఆదివారం), మరియు మే 11, 2024 (శనివారం) జరిగే అవకాశం ఉంది. ఔత్సాహిక అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్: www.set-test.org/ ద్వారా దరఖాస్తు చేయడం ద్వారా తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. SET 2024 ద్వారా అప్లై చేసుకోవాల్సిన ప్రోగ్రామ్స్:

B.B.A. - Honours / Honours with Research B.C.A (Honours / Honours with Research) B.B.A (Information Technology) - Honours /Honours with Research B.A. (Mass Communication) - Honours / Honours with Research B.Sc. (Economics)-Honours / Honours with Research B.Sc. (Applied Statistics and Data Science) - Honours / Honours with Research

సింబియాసిస్ లా అడ్మిషన్ టెస్ట్ (SLAT): సింబియాసిస్ లా అడ్మిషన్ టెస్ట్ 2024 లేదా SLAT 2024 టెస్ట్ మే 5, 2024 (ఆదివారం) మరియు మే 11, 2024 (శనివారం) CBT మోడ్‌లో SLAT 2024 పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తారు. ఇందుకోసం , సింబియాసిస్ టెస్ట్ సెక్రటేరియట్ డిసెంబర్ 13, 2023న SLAT దరఖాస్తు ప్రక్రియ 2024ను ప్రారంభించింది. పూణే, నోయిడా, హైదరాబాద్ మరియు నాగ్‌పూర్‌లలో ఉన్న అన్ని సింబియాసిస్ లా స్కూల్స్ (SLSలు)లో ప్రవేశం కోసం ఈ పరీక్ష నిర్వహిస్తారు. దిగువ ఇవ్వబడిన ప్రోగ్రామ్‌లను కొనసాగించాలని ఎదురుచూస్తున్న అభ్యర్థులు నియమించబడిన అధికారిక వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయడం ద్వారా వారి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగించవచ్చు: https://www.set-test.org/h ద్వారా యాక్సెస్ చేయవచ్చు.

## రెండు సంవత్సరాలలో 1,00,000 కార్ల విక్రయాలను నమోదు చేసిన స్కోడా ఆటో ఇండియా

ముంబై, (విశాఖ సమాచారమ్): స్కోడా ఆటో ఇండియా తన అమ్మకాల వేగాన్ని కొనసాగించింది మరియు గత రెండు సంవత్సరాల్లో 1,00,000 కార్లను విక్రయించడంలో ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. ఇది భారతదేశ-కేంద్రీకృత ఉత్పత్తి వ్యూహానికి బలమైన నిదర్శనం, ఇది రెండు ప్రపంచ-స్థాయి ఉత్పత్తులు - కుషాక్ మరియు స్లావియాను ప్రారంభించింది, ఇది భారతీయ మార్కెట్‌కు తగినట్లుగా తయారు చేయబడింది. ఈ రెండు మోడల్‌లు ఈ వాల్యూమ్‌లను సాధించడంలో కీలకపాత్ర పోషించాయి, ఈ మైలురాయిని చేరుకోవడానికి కంపెనీకి గతంలో ఆరు సంవత్సరాల కంటే ఎక్కువ సమయం పట్టింది.

ఈ రెండు కార్లు కుషాక్ మరియు స్లావియాల ప్రవేశం తర్వాత 2022 సంవత్సరం స్కోడా ఆటో ఇండియాకు రికార్డ్ సంవత్సరంగా నిలిచింది. 2023లో, సరఫరా సమస్యలు మరియు సంబంధిత అడ్డంకుల వల్ల వేగం కొద్దిగా తగ్గింది. పూర్తి పునరుద్ధరణకు కృషి చేస్తున్నప్పుడు, స్కోడా జనవరి 1 నుండి డిసెంబర్ 31, 2023 మధ్య కాలంలో 48,755 యూనిట్ల విక్రయాలను సాధించింది.

అమ్మకాల పనితీరుపై మాట్లాడుతూ, మిస్టర్ పీటర్ జనేబా, బ్రాండ్ డైరెక్టర్, స్కోడా ఆటో ఇండియా, ఇలా అన్నారు, "2022 రికార్డు స్థాయి తర్వాత 2023 లో కూడా మా జోరును కొనసాగించడం మాకు చాలా ముఖ్యంగా మారింది.2023లో మా ప్రయత్నాలు మా ఉత్పత్తి శ్రేణిలో నిరంతర మెరుగుదలల ద్వారా మా పొజిషన్ ను ఏకీకృతం చేయడం, మా నెట్‌వర్క్‌ను విస్తృతం చేయడం మరియు మరింత సంతృప్తి చెందిన కస్టమర్‌ల కోసం అమ్మకాలు మరియు అమ్మకాల తర్వాత కూడా నాణ్యతను మెరుగుపరచడంపై దృష్టి సారించాయి, మా కస్టమర్ యొక్క అన్ని అవసరాలను తీర్చడానికి మా హ్యూమన్ టచ్ ఫిలాసఫీ ద్వారా కనెక్ట్ చేయబడింది. సంవత్సరం మొదటి అర్ధభాగంలో సరఫరా సవాళ్లు ఉన్నప్పటికీ, మేము 2023 చివరి త్రైమాసికాన్ని సానుకూలంగా ముగించామని నిర్ధారించుకున్నాము. 2024 కోసం, మేము ఇప్పటికే ఉన్న శ్రేణిపై అద్భుతమైన ఉత్పత్తి ప్రక్రియలను, కొత్త ఉత్పత్తి ప్రకటనలు, ఎగుమతుల ద్వారా మా వృద్ధిని మరింతగా పెంచడం మరియు మా నెట్‌వర్క్‌ని విస్తరించడం వంటి అంశాలను కలిగి ఉన్నాము. మరియు మేము స్కోడా కుటుంబంలోకి కొత్త కస్టమర్‌లను స్వాగతిస్తున్నందున, కస్టమర్ సంతృప్తి ప్రాధాన్యతగా మా కేంద్రీకృత దృష్టిని కొనసాగిస్తాము."

**అమ్మకాలు:** స్కోడా ఆటో ఇండియా 2023 సంవత్సరంలో 48,755 అమ్మకాలను నమోదు చేసింది. కంపెనీ 53,721 కార్ల విక్రయాలను నమోదు చేసిన 2022 రికార్డు సంవత్సరాన్ని ఇది అనుసరిస్తుంది.

Q3 2021 మరియు Q1 2022 అంతటా కుషాక్ మరియు స్లావియా యొక్క తాజా లాంచ్‌లపై రికార్డు సృష్టించబడినప్పటికీ, 2023 సంవత్సరంలో కంపెనీ తమ ఉత్పత్తులను మరింత బలోపేతం చేసింది, కోడియాక్ కూడా 2022 కంటే 100% వృద్ధిని నమోదు చేయడంతో. ఆల్-టైమ్ హై వార్షిక అమ్మకాల వాల్యూమ్‌ను నమోదు చేసింది.

## సమ్మె కాలంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు జివిఎంసి కి సహకరించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పారిశుధ్య కార్మికుల సమ్మె కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చలు ఫలించకపోవడంతో వారు సమ్మె లో కొనసాగుతున్నందున, పారిశుద్ధ్య నిర్వహణలో కలుగుతున్న అంతరాయానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను జివిఎంసి చేస్తుందని అందుకు ప్రజలందరూ జీవీఎంసీకి సహకరించాలని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ పత్రిక ప్రకటన ద్వారా గురువారం తెలిపారు.

జివిఎంసి పరిధిలో గల పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మె కాలంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో కలుగుతున్న అంతరాయానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంఘాలు స్పందిస్తూ జివిఎంసి కి సహకరిస్తున్నందుకు అందరికీ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమ్మె కారణంగా పారిశుధ్య పనుల నిర్వహణలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఈ సమ్మె కాలంలో తాత్కాలిక డైలీ వేజ్ పద్ధతిన పారిశుధ్య నిర్వహణకు ప్రైవేట్ వర్కర్స్ ను మరియు చెత్తను తరలించడానికి ప్రత్యేకంగా తాత్కాలిక వాహనాలను జివిఎంసి ఏర్పాటు చేయుచున్నదని కమిషనర్ తెలిపారు .

కావున జి.వి.ఎం.సి. పరిధిలో గల ప్రజలందరూ, తమ ఇళ్లల్లో ఉత్పతి అయినటువంటి తడి, పొడి చెత్తను బహిరంగ ప్రదేశాలలో, రోడ్లపై, గెడ్డలలో ఫుట్పాతులపై పడవేయకుండా మీ సమీపంలోనున్న చెత్త బిన్స్ లలో మాత్రమే వేయవలెనని తెలిపారు. మన చెత్త-మన బాధ్యత అంటూ ఈ అసౌకర్యానికి ప్రజలందరూ సహకరించ వలసిందిగా కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## అంగన్‌వాడీల 24వ రోజు సమ్మెలో శవ ఆసనంతో నిరసన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని చేస్తు నిరవధిక సమ్మె 24 రోజుకు చేరుకుంది. ఈ రోజు జివియంసి శిబిరం వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మినీలు శవాసనం వేసి తమ నిరసను తెలిపారు. నిన్న జరిగిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో పోలీసులు అతిగా వ్యవహరించి మహిళపై విచక్షణా రహితంగా ప్రవర్తించారు. అరెస్టుల సందర్భంలో అనేకమంది మహిళలకు గాయాలు అయ్యాయి. కొంతమంది మగ పోలీసులు మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించారు. బలవంతంగా రొడ్లుపై ఈడ్చుకు వెళ్ళి వ్యాన్‌ల్లో విసిరేసారు. దీనితో మహిళలు ఒళ్ళునొప్పులు, కాళ్ళు, చేతులు నొప్పులతో మరియు జ్వరాలతో బాధపడుతునే ఈ రోజు జివియంసి సమ్మె శిబిరంలో శవాసనం వేసి పడుకున్నారు. ఈ ప్రభుత్వం 24 రోజుల నుండి సమ్మె చేస్తున్నా "ప్రాణంలేని శవంలాగా వ్యవహరిస్తుందని" అందుకే తాము శవాసనంతో నిరసన తెలుపుతున్నామన్నారు.

ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వై.తులసి మాట్లాడుతూ పోలీసులు లాఠీచార్జీలు చేసిన, అరెస్టులు చేసిన, నిర్భంధాలు ప్రయోగించినా తమ డిమాండ్‌లు సాధించేవరకు పోరాటం ఆగదన్నారు. మరోప్రక్క ప్రభుత్వం డిమాండ్‌లు పరిష్కరించకుండా ఉద్యోగాల నుండి తొలగిస్తామని సర్క్యులర్స్ జారీ చేస్తున్నారని ఇటువంటి వాటికి బెదిరేది లేదన్నారు. రేపు 05-01-2024 నుండి విజయవాడలో 24గంటల నిరాహారదీక్షలు ప్రారంభమౌతున్నాయని, 06-01-2024 తేది నుండి విశాఖతో పాటు అన్ని జిల్లాలలోను నిరాహారదీక్షలు ప్రారంభిస్తున్నామన్నారు. ప్రభుత్వం దిగివచ్చేవరకు తమ పోరాటం కొనసాగుతుంద న్నారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికవర్గం పెద్దఎత్తున పోరాడుతుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సరైనది కాదన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, సమగ్రశిక్షాభియాన్ ఉద్యోగుస్తులు దీర్ఘకాలంగా పోరాడుతున్న వీరిపై పోలీసు నిర్భంధాలను ప్రయోగించి అణిచివేయాలని చూస్తున్నారన్నారు. ఈ పోరాటం చేస్తువారందరికీ సిఐటియు మరియు ఇతర ప్రజాసంఘాలు అన్ని అండగ వుంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ గౌ.అధ్యక్షురాలు పి.మణి, యూనియన్ నాయకులు ఆర్.శోభారాణి, ఎం.వెంకటలక్ష్మి, ఆర్.నాగేశ్వరి, రామలక్ష్మి, పూజిత, పార్వతీ, నరసయ్యమ్మ, పాపవేణి, రాధరాణి, శ్యామల, ఎ.సత్య,, బి.ఈశ్వరమ్మ ఆర్.ఈశ్వరమ్మ, తదితరులతో పాటు వందలాది మంది అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## 82 వార్డులో ఘనంగా ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) అనకాపల్లి జోన్ 82 వ వార్డు 14 సచివాలయం పరిధిలోని ఉమ్మలాడ వెళ్లే మార్గంలో బుధవారం నువ్వే మా నమ్మకం జగనన్న (ఏపీ నీడ్స్ జగనన్న) కార్యక్రమం ఘనంగా జరిగింది. మాజీ కౌన్సిలర్ సీనియర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి ,భోగలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ముందుగా కార్పొరేటర్ మందపాటి సునీత మాట్లాడుతూ మీరందరూ ఇచ్చిన అవకాశంతో 82 వ వార్డు కార్పొరేటర్ గా విజయం సాధించి వార్డులోని సమస్యలన్నీ పరిష్కరించి, అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని వివరించారు. ఇప్పటికే వార్డు పరిధిలో 17.5 కోట్ల రూపాయలతో వాడిని అభివృద్ధి చేశామన్నారు. వార్డు పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న మురిగునీటి వ్యవస్థను మెరుగుపరచడం జరిగిందన్నారు అలాగే అన్ని ప్రాంతాల్లోని రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ఆమె వివరించారు. అలాగే మిగిలిన సమస్యలన్నీ కూడా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జాజులు రమేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలకా సత్యనారాయణ, శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆళ్ళ నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి గైపూరి రాజు, ప్రధాన కార్యదర్శి దాడి నారాయణరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మూనూరు శ్రీనివాసరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రి భాస్కరరావు, మళ్ళ స్వామి, బొడ్డేడ శివకృష్ణ మళ్ళ బలరామ్, డేనియల్, డొంక సత్తిబాబు, కొన ఉమా, పేలూరు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరూవాడా పింఛన్ల పండుగ

### హర్షం వ్యక్తం చేస్తున్న అవ్వాతాతలు



విజయనగరం: ఇంటికి పెద్దకొడుకుగా నిలిచి పేద కుటుంబాలను ఆదుకుంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చినందుకు అవ్వాతాతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అన్న మాట ప్రకారం పింఛన్ రూ.3వేలకు పెరగడంతో, అవ్వాతాతలు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, దివ్యాంగుల కళ్లలో సంతోషం తాండవిస్తోంది. ఎంఎల్‌ఏలు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పింఛన్ల పండుగ ఊరూరా ఉత్సాహంగా జరుగుతోంది.

ఇచ్చిన హామీకి కట్టుబడి క్రమం తప్పకుండా అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయడమే కాకుండా, పింఛన్ మొత్తాన్ని దశలవారీగా రూ.3వేలకు చేర్చి, ముఖ్యమంత్రి తన మాట నిలబెట్టుకున్నారు. తాజా పెంపుతో జిల్లాలో పింఛన్ల సంఖ్య 2,85,675 కి చేరింది. పింఛన్ల కోసం నెలకు సుమారు రూ.83.54 కోట్లను వెచ్చించారు. డిసెంబరు వరకు పింఛన్ల సంఖ్య జిల్లాలో 2,82,748 ఉండేది. వీటికోసం నెలకు సుమారుగా రూ.76.95 కోట్లను వెచ్చించేవారు. కొత్తగా మరో 3,709 పింఛన్లు ఈ నెలలో మంజూరయ్యాయి. వాస్తవానికి 2019 మే నాటికి జిల్లాలో పింఛన్ల సంఖ్య 2,27,861 ఉండేది. వీటికోసం నెలకు సుమారుగా రూ.53.46 కోట్లను ఖర్చు చేసేవారు. అప్పుడు నెలకు రూ.2వేలు చొప్పున మాత్రమే పింఛన్ ఇచ్చేవారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహనరెడ్డి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన మరుసటి నెల నుంచే పింఛన్ మొత్తం రూ.250 పెరిగింది. అప్పటినుంచి ఏటా రూ.250 చొప్పున పెరుగుతూ ఈ నాలుగేళ్లలో పింఛన్‌ను రూ.3వేలకు చేరింది. అలాగే పింఛన్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అర్హతే ప్రామాణికంగా 2020 జనవరి నుంచి 2021 జులై మధ్య 44,735, 2022 జనవరిలో 7,093, 2023 జనవరిలో 19,924 కొత్త పింఛన్లు మంజూరు కాగా, 2024 జనవరిలో 3,709 పెరిగాయి.

ఈ నాలుగేళ్లలో జిల్లాలో పింఛన్ల సంఖ్య 75,461 పెరిగి, మొత్తం పింఛన్ల సంఖ్య 2,85,675కు చేరుకుంది. మొత్తం పింఛన్ల కోసం నెలకు సుమారు రూ.83.54 కోట్లు చెల్లించనున్నారు. ఈ జనవరి నుంచి అదనంగా నెలకు సుమారు కోటి,11 లక్షలు వెచ్చిస్తున్నారు. పింఛన్ అందుకోవడం కోసం అప్పట్లో నెలనెలా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పడరాని పాట్లు పడేవారు. గ్రామాల్లో ఎక్కడో ఒకచోట పింఛన్ల పంపిణీ జరిగేది. వృద్ధులు, వికలాంగులు పింఛన్ కోసం క్యూల్లో నిలబడలేక నానా అవస్థలూ పడేవారు. ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి, ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటికే చేర్చారు. వలంటీర్ల ద్వారా ప్రతీ నెలా 1వ తేదీనే లబ్దిదారుల ఇంటివద్దకే ఠంచన్‌గా పింఛన్ పంపిస్తూ, వారి కష్టాలను తొలగించారు.

ఇప్పటికే విజయనగరం, బొబ్బిలి అర్బన్, కొత్తవలస, సంతకవిటి, వేపాడ మండలాల్లో ఈ నెల 3వ తేదీ నుంచి కొత్త పింఛన్లను పంపిణీని ప్రారంభమయ్యింది. గురువారం నాడు భోగాపురం, డెంకాడ, గజపతినగరం, జామి, ఎల్.కోట, మెరకముడిదాం, తెర్లాం, వంగర, విజయనగరం కార్పొరేషన్‌లో పింఛన్ల పంపిణీ నిర్వహించారు. శుక్రవారం బాడంగి, చీపురుపల్లి, దత్తిరాజేరు, పూసపాటిరేగ, రేగిడి, ఎస్.కోట మండలాల్లో, శనివారం బొండపల్లి, గరివిడి, నెల్లిమర్ల, నెల్లిమర్ల అర్బన్, రాజాం, రామభద్రాపురం మండలాల్లో, సోమవారం నాడు బొబ్బిలి, గంట్యాడ, గుర్ల, మెంటాడ, రాజాం అర్బన్‌లో పింఛన్ల పంపిణీ జరుగుతుంది.

**రోజంతా పింఛన్ కోసం పడిగాపులు**

గతంలో పింఛన్ కోసం రోజంతా పడిగాపులు పడేవాళ్లం. వెయ్యి రూపాయలు పింఛన్ దగ్గరనుంచీ మాకు ఇదే పరిస్థితి. జగన్ మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ యాతన లేదు. మేలు లేవకముందే వలంటీర్ తలుపుతట్టి మాకు పింఛన్ ఇస్తున్నారు. ముఖ్యమంత్రి మా కుటుంబాన్ని పెద్దకొడుకులా ఆదుకున్నారు. మాకు కొండంత ధైర్యం వచ్చింది.

**హేట్సాఫ్ జగనన్న**

నా భర్త చనిపోయాక నాకు వితంతు పింఛన్ మంజూరు చేశారు. మా అబ్బాయికి కేన్సర్ సోకి ఇబ్బంది పడుతున్న సమయంలో, ఆరోగ్యశ్రీ పథకం ఎంతగానో ఆదుకుంది. బాబుకి కేన్సర్ వ్యాధికి వైద్యం చేయించుకున్నాము. మా అమ్మాయికి వలంటీర్ జాబ్ ఇచ్చి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు**

పింఛన్ రూ.3వేలకు పెంచడం ద్వారా ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ప్రతీ నెలా 1వ తేదీనే మా ఇంటికి పింఛన్ డబ్బులు పంపిస్తున్నారు. పిల్లలపై ఆధార పడకుండా, మా మందులు, ఇతర ఖర్చులకు ఆ డబ్బులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

**జగనన్నే మళ్లీ రావాలి**

ఇంటికి పెద్దకొడుకుగా నిలబడి, మా కుటుంబాన్ని ఆదుకుంటున్న జగనన్నే మళ్లీ రావాలి. ఆయన ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ రూ.3వేలకు పెంచారు. ఇతర పథకాలు కూడా మాకు అందుతున్నాయి. ముఖ్యమంత్రి గారికి ఎంతగానో రుణపడి ఉంటాము.

**చాలా సంతోషంగా ఉంది**

ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను రూ.3వేలకు పెంచారు. ఇదే కాకుండా ఇతర పథకాల ద్వారా మాకు ఎంతో మేలు జరిగింది. చాలా సంతోషంగా ఉంది. మాకు ఎన్నోవిధాలుగా మేలు చేస్తున్న ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు.


సాదర స్వాగతం

ఫ్రెండ్స్ కామెడీ క్లబ్

విశాఖపట్నం మరియు హైదరాబాద్

12వ వార్షికోత్సవ ఆహ్వానము

ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించు వినోదాల విందులో బాగంగా

"నవ్వుకుందాం రండి" (అవధాన రూపకం)

184వ ప్రదర్శన (పేరడి అవధానం)

పాల్గొనువారు:

జె.ఎల్. నరసింహం, (హాస్యావధాని), కె.ఎల్. కామేశ్వరరావు, (సమన్వయ కర్త)

బి. మోహన్ కృష్ణ, (అప్రస్తుతం), ఎమ్.వి. సుబ్రహ్మణ్యం, (నిర్వాహన)

పృచ్ఛకులు : నందూరి రామకృష్ణ, డా॥ రజని, డేవిడ్‌రాజు, జబర్దస్త్ ప్రకాష్, శివజ్యోతి, తులసి గణేష్, జవ్వాది లక్ష్మి

ముఖ్య అతిథులు :

శ్రీ దాడి సత్యనారాయణ గారు, ఎ.పి మా అధ్యక్షులు

శ్రీ తిలక్ పట్నాయక్, ట్యాక్స్ కన్‌సల్టంట్, ఎన్‌రిచ్ (ప్రెసిడెంట్)

శ్రీ బి. మల్యాద్రి, రిటైర్డ్ జి.ఎమ్, స్టీల్ ప్లాంట్,

డా॥ పురుషోత్తమ్, ఎలక్ట్రో హోమియోపతి,

శ్రీ బాదంగీర్ సాయి, రంగసాయి గ్రంథాలయం

వేదిక :

పౌర గ్రంథాలయం, ద్వారకానగర్, విశాఖపట్నం.

తేది : 07-01-2024, సమయం : సా॥ 6.30 ని॥ల నుండి 9.00 గం॥ల వరకు

అందరూ ఆహ్వానితులే

ఇట్లు

ఎమ్.వి. సుబ్రహ్మణ్యం,

వ్యవస్థాపక అధ్యక్షులు, ఫ్రెండ్స్ కామెడీ క్లబ్.


ఫోన్: 9177363068, 9440115268

## రాంకీ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : పరవాడ రైతులు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ పెద్ద చెరువు వద్ద రైతులు 26 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న రామ్ కీ యాజమాన్యం స్పందించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ శిబిరాన్ని గురువారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం అక్రమంగా చెరువుల్లోకి సిఈటిపి నుండి వ్యర్థ రసాయనాలను విడిచి పెడుతున్నారని దీనివలన మత్స్య సంపద నాశనం అవుతుందని వ్యవసాయం రైతులు చేయడం మానేశారని పాడిపశువులు చూలి నిలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రాంకీ యాజమాన్యానికి మరో 50 ఎకరాలు ల్యాండ్ ఫిల్ నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. ల్యాండ్ ఫిల్ విస్తరించడం వలన ఫార్మా ఘన వ్యర్థాలు నిల్వచేసి ఉంచడం వలన తాడి గ్రామం భూగర్భ జలాలు నాశనం అయ్యాయని మండలంలో అనేక గ్రామాల్లో మంచినీరు కొనుక్కొని తాగుతున్నారని నాశనం ల్యాండ్ ఫిల్ విస్తరణ పనులను నిలిపివేయాలని దీనివలన పొమ్మనకుండా పొగ పెట్టినట్లు అవుతుందని తాడి, తానం, పరవాడ, లంకెలపాలెం మండలంలో అనేక గ్రామాలు మరింత కాలుష్యాన్ని ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. ఇప్పటికే గ్రామాల్లో క్యాన్సర్, ఊపిరితిత్తులు, కిడ్నీ చర్మ శ్వాసకోస సంబంధ జబ్బులతో ఈ కాలుష్యంతో అల్లాడుతున్నారని, రాంకీ యాజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం క్రిమినల్ చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాంకీ యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. తాడి గ్రామాన్ని తరలించడానికి చర్యలు చేపట్టని రాష్ట్ర ప్రభుత్వం రాంకీ యాజమాన్యానికి ల్యాండ్ ఫిల్లింగ్ నిమిత్తం 50 ఎకరాలు కేటాయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టకపోతే రాంకీ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పైలా అప్పారావు, శ్రీను, బండారు రామారావు, నాయుడు, ఎస్ ఎస్ నాయుడు, దుంగల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## అంధ విద్యార్థినిని సత్కరించిన ఉపాధ్యాయులు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం గొడిచర్లలో చదువుకు పేదరికం, అంధత్వం అడ్డుకాదని, లక్ష్యం ఉంటే చాలని నిరూపించిన సింహాచలం అనే అంధ విద్యార్థినిని గొడిచర్ల హైస్కూల్లో హెచ్.ఎమ్. రామ ప్రతాపరావు అధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సత్కరించారు. ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ పర్యవేక్షణలో అంధవిద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు హెచ్. ఎమ్.రామ ప్రతాపరావు తెలిపారు. లూయీ బ్రెయిలీ జన్మదినోత్సవాన్ని గొడిచర్ల హైస్కూల్‌లో నిర్వహించారు. గత ఏడాది ఇదే పాఠశాలలో పదవ తరగతి చదువుకుని 295/500 మార్కులతో ఉత్తీర్ణత సాధించి చదువుకి అంధత్వం అడ్డుకాదని ఆమె నిరూపించింది. స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్‌తో పాటు పలుమార్లు ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా అంధ విద్యార్థిని సింహాచలం మాట్లాడుతూ తాను తుని వివేకా కళాశాలలో ఇంటర్ చదువుతున్నానని మంచి మార్కులను సాధించి సమాజంలో ఉన్నతంగా ఎదిగి, తన లాంటి ఎంతోమందికి సహపడాలనేదే తన ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 55వ వార్డ్‌లో రూ.148.35 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 5వ జోన్ 55వ వార్డు పరిధిలోని రెడ్డి కంచరపాలెం, జాషువా నగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.148.35 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, వార్డు కార్పొరేటర్ కె. శశికళతో కలిసి శంకుస్థాపన చేశారు.


ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కోట్లాది రూపాయలు జివిఎంసి ఆర్థిక నిధులుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా 55వ వార్డు పరిధిలోని సుమారు 1.48 కోట్ల రూపాయలు వెచ్చించి రెడ్డి కంచరపాలెం, జాషువా నగర్ పరిసర ప్రాంతాలలో సిసి రోడ్లు, సిసి కాలువలు, ఎస్డబ్ల్యూ కాలువలు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేయడంతో పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. తాగునీరు, విద్యుత్తు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం మొదలైన మౌలిక సదుపాయాలను ప్రజలకు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది, వైయస్సార్ సిపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తాతయ్యా మీ మనవడు సీఎం జగన్ మరలా పెన్షన్ పెంచారు : ఎంపీపీ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో 2024 నుంచి రూ.3000ల పెన్షన్ ఇస్తానన్న మాట ప్రకారం అవ్వా తాతలకు పెన్షన్ పెంచారన్నారు. గురువారం మండలంలో ఏటికొప్పాకలో, పులపర్తి, కృష్ణాపురం, లైన్ కొత్తూరు సచివాలయ పరిధిలో వృద్ధులకు రూ.2,750ల నుంచి రూ.3000లకు పెరిగిన పెన్షన్లను ఎంపీపీ బోదెపు గోవింద్, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి రాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా సీఎం జగన్ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాలాభిషేకం చేసినవంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం రూ.3000లకు పెన్షన్‌ను పెంచుకుంటూ వచ్చారని, ఇలాంటి సంక్షేమ పాలన కోసం రానున్న ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా ఆశీస్సులందించాలని కోరారు. పెన్షన్ల పంపిణీలో కూడా వాలంటీర్లు ప్రతినెల 1వ తేదీన లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వచ్చి పింఛన్లు ఇస్తున్నారని అలాగే మంజూరు విషయంలో కూడా పారదర్శకంగా వ్యవహరిస్తున్నారని సచివాలయ వ్యవస్థ ద్వారా జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అప్పల నాయుడు, మండల పార్టీ కన్వీనర్ కొల్లి త్రినాధ్, సర్పంచ్ కొండబాబు, ఎంపీటీసీ నూకేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు, వైసీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676